

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
3
శుక్రవారం 5 సెప్టెంబరు 2025





జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 56 మంది

నేడు భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో అవార్డులు అందజేత

భీమవరం టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):గురు పూజోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 56 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ గురువారం రాత్రి ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుల కేటగిరీలో 8 మంది, స్కూల్ అసిస్టెంట్‌ల నుంచి 21 మంది, సెకండరీ గ్రేడ్ టీచర్ల నుంచి 22, సీఆర్ఎంటీ నుంచి ఇద్దరు, పీటీఐల నుంచి 2, ఐఈఆర్పిల నుంచి ఒకరిని ఎంపిక చేశామన్నారు. శుక్రవారం భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో జరుగు గురు పూజోత్సవ కార్యక్రమంలో వీరికి అవార్డులను అందిస్తామన్నారు.

ప్రధానోపాధ్యాయుల కేటగిరీలో..

1 పి.జయవెంకటేశ్వర్లు - జడ్పీహెచ్ఎస్, పిప్పర
2 కె.నిర్మలాదేవి - జడ్పీహెచ్ఎస్, కోపల్లె
3 కె.పద్మావతి - జడ్పీహెచ్ఎస్ (బాలురు), తణుకు
4 ఎస్ఎల్ శారదాదేవి - జడ్పీహెచ్ఎస్, దొడ్డనపూడి
5 వి.అనురాధ - జడ్పీహెచ్ఎస్ , చినఅమిరం
6 సూర్యకుమారి, మునిసిపల్ హైస్కూల్,చిన మామిడిపల్లి
7 కె.శ్రీనివాసరావు - జడ్పీహెచ్ఎస్, రాయకుదురు
8 కె.ఇందిర - జడ్పీహెచ్ఎస్, ఆకివీడు

స్కూల్ అసిస్టెంట్..

1 కె.మునీంద్రరావు - జడ్పీహెచ్ఎస్, ఇరగవరం
2 జీవీవీ రామానుజరావు - ఎంపిపిఎస్, బంటుమిల్లి
3 జి.శ్రీనివాస వర్మ - జడ్పీహెచ్ఎస్, జిన్నూరు
4కె.ఉమామహేశ్వరి -జడ్పీహెచ్ఎస్, ఎస్.ఇల్లింద్రపర్రు
5 సీహెచ్ వెంకట్రావు- పీఎల్‌కె ఎయిడెడ్, పాలకొల్లు
6 ఎల్‌వీవీఎస్ శర్మ - జడ్పీహెచ్ఎస్, పాలి
7 వెంకటేశ్వరరావు - ఎంపీయూపీఎస్, బాడవ
8 ఎం.వనజాక్షి - మునిసిపల్ హైస్కూల్, భీమవరం
9 బి.బంగార్రాజు- జడ్పీహెచ్ఎస్, అలంపురం
10 జి.శ్రీనివాసరాజు - జడ్పీహెచ్ఎస్, చిన అమిరం
11 ఎస్.సూర్యనారాయణ - జడ్పీహెచ్ఎస్, మండపాక
12 కె.కామేశ్వరరాజు- ఎంపీపీఎస్, ఎ.వేమవరం
13 డి.నరసింహారావు- ఎంపీపీఎస్, మాముడూరు
14 ఎం.దుర్గాభవానీ - జీహెచ్ఎస్ , ఆచంట
15 ఎఆర్‌వీ ప్రసాదరావు- ఎంపీపీఎస్- మత్రిమూల
16 కె.వెంకటేశ్వరరావు- జడ్పీహెచ్ఎస్,జగన్నాధపురం
17 జి.జయకుమారి - జడ్పీహెచ్ఎస్, జట్లపాలెం
18 వైవీవీఎస్‌వీ ప్రసాద్- ఎంపీపీఎస్, సీసలి
19 పి.దుర్గారావు - జడ్పీహెచ్ఎస్, పెన్నాడ
20 వి.సుమలత - జడ్పీహెచ్ఎస్,ఈస్ట్ విప్పర్రు
21 ఐ.ఉదయభాస్కరావు - జడ్పీహెచ్ఎస్, దువ్వ


సెకండరీ గ్రేడ్ విభాగం

1 పీఎస్ఎస్ఎన్ మూర్తి- ఎంపీపీఎస్,పెద్దిరెడ్డిపాలెం
2 ఎ.అప్పలరాజు- ఎంపీపీఎస్, ఉరదాళ్లపాలెం
3 పి.విజయశ్రీ - ఎంపీపీఎస్, గుబ్బలవారిపాలెం
4 బి.ఉషాదీప్తి - ఎంపీపీఎస్, ఏపీ పాలెం,ఇరగవరం
5 వీఎస్ఎస్ఎల్‌హెచ్ ఆచార్యులు- ఎంపీపీఎస్,పాలమూరు
6 తోట జాన్సీరాణి - ఎంపీపీఎస్-2, మొగల్తూరు
7 వై.శోభారాణి- ఎంపీపీఎస్- ఆలమూరు
8 డీఎన్‌వీ సత్యనారాయణ -ఎంపీపీఎస్,మాముడూరు
9 జి.సుధాకర్- ఎంపీపీఎస్- పెన్నాడపాలెం
10 డేగల ధృవిత- ఎంపీయూపీఎస్- చల్లావారి మెరక
11 జేఎస్‌వీవీ లింగేశ్వరరావు- ఎంపీపీఎస్- వర్లా తిప్ప
12 బీవీఎస్ కృష్ణబాబు- ఎంపీపీఎస్, వెస్ట్ కమతాలపల్లి
13 వి.శ్రీనివాసపురుషోత్తం- ఎంపీపీఎస్, ఆకివీడు
14 జి.రాధాకృష్ణ- ఎంపీపీఎస్, ఈడూరు-2
15 ఓ.శ్రీనివాసరావు- ఎంపీపీఎస్-2, కాశిపాడు
16 వి.సాల్మన్‌రాజు- ఎంపీపీఎస్, మేడవరం
17 షేక్ సాధిక ఉన్నీసా- ఎంపీపీఎస్,కటికలవారి పేట
18 కె.కృష్ణమూర్తి- జడ్పీహెచ్ఎస్, ఎల్ఎన్‌పురం
19 ఎన్.శివనాగమణి- ఎంపీపీఎస్- రావిపాడు
20 సీహెచ్ నాగసత్యసాయి - ఎంపీపీఎస్-2, తేతలి
21 పి.స్వరూప - ఎంపీపీఎస్, వెంకటరావుతోట
22 పి.వెంకటేశ్వరరావు- ఎంపీపీఎస్, చిలుకూరు

సమగ్ర శిక్ష

1 ఎస్‌కె అబ్దుల్లా- సీఆర్ఎంటీ - జడ్పీహెచ్ఎస్,రేలంగి
2 ఎస్.బుజ్జి- సిఆర్ఎంటి- జడ్పీహెచ్ఎస్,పోడూరు
3 అమీర్ నబీల్. : పీఐటీ (క్రాఫ్ట్)
మునిసిపల్ ఉన్నత పాఠశాల- చినరంగనిపాలెం
4 వి.సుధాకర్- పీఐటీ (ఆర్ట్)- జడ్పీహెచ్ఎస్, పెన్నాడ
5 జె.విజయలక్ష్మి: ఐఈఆర్‌పీ(భవిత కేంద్రం)పెనుమంట్ర

మా మంచి మాస్టార్లు
నేడు ఉపాధ్యాయ దినోత్సవం 4



మాధవరం-కంసాలిపాలెం వంతెన బంద్
యూరియా వెతలు
సొసైటీలకు పోటెత్తిన రైతులు.. దొరసానిపాడు ఎరువుల దుకాణంలో జేసీ ధాత్రిరెడ్డి తనిఖీ
అత్తిలిలో రెండు ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్
జీఎస్‌టీ తగ్గింపు హర్షణీయం : కేంద్ర సహాయ మంత్రి వర్మ 5



లోకల్ ఫైట్

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆ దిశగా స్పష్టత ఇచ్చింది. వచ్చే జనవరిలోగా ఎన్నికలు పూర్తి కావాలంటూ కమిషన్ ప్రకటించడంతో జిల్లాల్లో ఆశావహుల్లో ఆసక్తి నెలకొంది. రిజర్వేషన్‌లపై చర్చ మొదలైంది. రాజకీయ పార్టీలు కూడా కేడర్‌ను సమాయత్తం చేసుకుంటున్నాయి. ఆశావహులు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు.. దీంతో స్థానికంగా ఎన్నికల వేడి మొదలైంది..

- స్థానిక ఎన్నికలపై స్పష్టత
- రాజకీయ వర్గాల్లో జోష్
- ఆశావహుల్లో ఆసక్తి
- విలీన సమస్యతో నాలుగు మునిసిపాలిటీలు ఎన్నికలకు దూరం
- హైకోర్టులో కేసులు ..
- ఇప్పటికీ పరిష్కారం కాని సమస్య
- పాతపద్ధతిలో నిర్వహిస్తారా ?

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల కోసం రాజకీయ శ్రేణులు తహతహలాడుతున్నాయి.ఆశావహులంతా తాము బరిలో ఉంటామంటూ ముందుగానే నియోజకవర్గ బాధ్యుల ముందు తమ అభీష్టాన్ని తెలిపారు. ఆ కోణంలోనే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో కార్యకర్తలు, నాయకులకు సర్దుబాటు చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేవారిని మాత్రం మినహాయిస్తున్నారు. రిజర్వేషన్‌లకు అనుగుణంగా కేడర్‌ను స్థానిక పోటీలకు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర యూనిట్‌గా మున్సిపాలిటీల రిజర్వేషన్ ఖరారు చేస్తారు. మండల యూనిట్‌గా పంచాయతీల రిజర్వేషన్‌ను నిర్ణయిస్తారు. ఇప్పటిదాకా జరిగిన నీటి సంఘాలు, విద్యా కమిటీల ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉంది. స్థానిక సంస్థలకు మాత్రం ఆ పార్టీ బరిలో ఉంటుందన్న ఉద్దేశంతోనే కూటమి శ్రేణులు సన్నాహాలు చేసుకుంటున్నారు. వైసీపీ కేడర్‌ను కూడా కొన్నిచోట్ల కూటమి పార్టీలు ఆహ్వానిస్తున్నాయి. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తమ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పావులు కదుపుతున్నారు. అయితే ఇది కూటమి పార్టీల మధ్య సయోధ్యకు కాస్త విఘాతం కలిగిస్తోంది. ఎన్నికల నాటికి అంతా సర్దుకుంటుందంటూ కేడర్ సర్దుబాటులో ధోరణిలో ఉంటోంది.

ఆ.. మున్సిపాలిటీల పరిస్థితి ఏమిటో ?

జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు పురపాలక సంఘాలకు ఐదేళ్లుగా పాలకవర్గాలు లేవు. వైసీపీ హయాంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించలేదు. మున్సిపాలిటీలకు ఆనుకుని ఉన్న గ్రామాలను విలీనం చేసే దిశగా గత ప్రభుత్వం చర్యలు తీసుకుంది. విలీన గ్రామాల ప్రజలు హైకోర్టును ఆశ్రయించడంతో విలీన ప్రక్రియ నిలిచిపోయింది. అప్పటికే విలీన గ్రామాలతో గత ప్రభుత్వం వార్డులను నిర్ణయించింది. ఎన్నికలకు సిద్ధమైంది. హైకోర్టు స్టేలతో ఎన్నికలు నిలిచి పోయాయి. వైసీపీ ప్రభుత్వం మాత్రం అప్పట్లో విలీన సమస్యను పరిష్కరించే - మిగతా 6లో..



దగ్గులూరులో వైద్య కళాశాల కోసం సేకరించిన స్థలం

వైద్య కళాశాలపై కదలిక

- పాలకొల్లులో నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం
- పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని నిర్ణయం
- 2027-28 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు కల్పించడమే లక్ష్యం

(భీమవరం-ఆంధ్రజ్యోతి) : పాలకొల్లు నియోజకవర్గంలో వైద్య కళాశాల నిర్మాణంపై కదలిక వచ్చింది. పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం చేపట్టడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది.గత ప్రభుత్వంలోనే పాలకొల్లు మండలం దగ్గులూరులో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 63 ఎకరాలు సేకరించారు. దాదాపు రూ.435 కోట్లు నిధులు కేటాయించారు. కానీ మంజూరు చేయలేదు. కళాశాల నిర్మాణానికి ఏజన్సీని ఖరారు చేశారు. అయినా పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుతం పనులు నిలిచి పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇలా 10 వైద్య కళాశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీటిపై రాష్ట్ర మంత్రిమండలి తాజాగా చర్చించింది, దగ్గులూరులో వైద్య కళాశాల నిర్మాణం సాధ్యా సాధ్యాలపై చర్చించి పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. దీనివల్ల వైద్య సదుపాయాలు పెరగనున్నాయి. వైద్య నిపుణులు అందుబాటులోకి రానున్నారు. దగ్గులూరు వైద్య కళాశాల్లో 2027-28 విద్యాసంవత్సరం నుంచే వైద్య విద్యార్థులకు అడ్మిషన్‌లు కల్పిం చేలా నిర్మాణం పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్దిపాటి మార్పులకు అనుమతి ఇస్తూ మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది.



ఆనందం

పండుగలకు సంబరాలే

నరసాపురం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):మార్కెట్‌లో ముందస్తు పండుగ సందడి నెలకొంది. దసరా, దీపావళికి 27 రోజులు ఉండగానే కేంద్రం అనేక వస్తువులపై జీఎస్టీలు తగ్గిస్తూ ప్రకటనలు చేయడంతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల సంతోషం, ఆనందాలకు హద్దుల్లేవు. ఈ నెల 22 నుంచి జీఎస్టీ (వస్తుసేవల పన్ను) సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. పేదలు, మధ్య తరగతికి ఊరటనిచ్చేలా పన్ను శ్లాబులు కుదింపు జరిగింది. మందులు, నిత్యావసర వస్తువులతోపాటు వాహనాలు, కార్లు, టీవీ, ఫ్రిజ్, మిక్సీల వంటి ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా భారీగా తగ్గుతుండటంతో ఇప్పటి నుంచే కొనుగోలుకు ప్లాన్ చేసుకుంటున్నారు. వ్యాపారులు కూడా జీఎస్టీ తగ్గడంతో పండుగ అమ్మకాలు భారీగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. దానికి అనుగుణంగా ఆఫర్లు, డిస్కౌంట్‌లు పెట్టేందుకు ప్లానింగ్ చేసుకుంటున్నారు.

పండుగలకు రూ.100 కోట్లపైనే వ్యాపారం

జిల్లావాసులు దసరా, దీపావళిలో ఎక్కువగా వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేయడం ఆనవాయితీ. ఈ రెండు పండుగల్లోనే జిల్లావ్యాప్తంగా దాదాపు రూ.100 కోట్లపైనే వ్యాపారం జరిగేది. దసరా నుంచి దీపావళి వరకు టూ వీలర్స్, కార్ల కంపెనీలు డిస్కౌంట్ సేల్ పేరుతో మేళాలు నిర్వహిస్తుంటాయి. ఎలక్ట్రానిక్ దుకాణదారులు ఈ పండుగ సమయాల్లో భారీ డిస్కౌంట్లు, ఆఫర్లు పెడతారు.

అమ్మకాలపై ఆసక్తి

జీఎస్టీ, కొవిడ్ తరువాత నెలకొన్న ఆర్థిక మాంద్యంతో జిల్లాలో పండుగ సేల్స్ తగ్గాయి.

జీఎస్టీ తగ్గింపుతో మార్కెట్‌లో జోష్
ధరలు తగ్గడంతో పండుగ ఆఫర్లకు రెడీ
బైక్‌లు, కార్లు కొనేందుకు ప్రజలు ఆసక్తి

వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ అధికంగా ఉండటంతో ఆ ధరలను చూసి జంకేవారు. ఇంట్లో వస్తువులు పాతపడినా వాటిని మార్చకుండా నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం బైక్‌లపై దాదాపు 10 శాతం వరకు జీఎస్టీ తగ్గింది. ఈ లెక్కన టూ వీలర్స్ కొనుగోలుపై రూ.10 నుంచి రూ.13 వేల వరకు ధరలు తగ్గనున్నాయి. కార్లకు రూ.50 నుంచి రూ.75 వేల వరకు ధరలు తగ్గనున్నాయి. ఇప్పటి వరకు 28 శాతం శ్లాబ్‌లో ఉన్న ఏసీలు, ఫ్రిజ్‌లు, టీవీ, సెల్‌ఫోన్‌లు 18 శాతానికి తగ్గించడంతో వీటి ధరలు కనీసంగా రెండు నుంచి 10 వేలకు తగ్గే అవకాశం ఉంది. వీటి అమ్మకాల్లో వృద్ధి పెరగనుంది. పండుగ ఆఫర్లు, డిస్కౌంట్లతో ఇంకా తగ్గే అవకాశం ఉంది.

పండుగ సేల్స్ బావుంటాయ్



జీఎస్టీ తగ్గడంతో ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయి. దీని వల్ల ఈసారి దసరా, దీపావళికి భారీగా బిజినెస్ ఉండవచ్చు. దానికి అనుగుణంగా సరుకు కొనుగోలుకు రెడీ అవుతున్నాం. గతంలో కస్టమర్లకు పండుగ సమయాల్లో ఏ విధమైన ఆఫర్లు ఇచ్చేవాళ్లమో ఈసారి అదే తరహా డిస్కౌంట్లు, ఆఫర్లు ఇస్తాం. వీటికి జీఎస్టీ తగ్గడం కస్టమర్లకు కొంత ఊరట ఇవ్వనుంది.

- సీహెచ్ కుమార్, ఎలక్ట్రానిక్ వ్యాపారి

ధరలు తగ్గడం సంతోషం



జీఎస్టీ ధరల్ని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం చాలా తీపికబురు. అన్ని వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ప్రధానంగా ఇంట్లో వాడే టీవీ, ఫ్రిజ్, ఏసీ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గడం వల్ల పండుగల సమయాల్లో పాత వస్తువుల్ని మార్చి కొత్తవి కొనుగోలు చేయవచ్చు.

- అన్నపూర్ణ, గృహిణి, నరసాపురం

నిత్యం మందులు వాడే వారికి ఊరట

జీఎస్టీ శ్లాబ్‌ల మార్పుల వల్ల అన్ని మందులు వివిధ స్థాయిల్లో ధరలు తగ్గనున్నాయి. 36 రకాల మందులపై పూర్తిస్థాయిలో పన్ను ఎత్తివేయడం నిరంతరం దీర్ఘకాలికంగా మందులు వాడేవారు. చాలామంది ప్రజలకు ఊరటనిస్తుంది. పన్ను తగ్గేవరకు డీలర్లు అంతరాయం కలిగిస్తే వినియోగదారులు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు.

- ఎం.విక్రమ్, ఏలూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్

ఎల్ఐసీ ఏజెంట్లు, ఉద్యోగులు సంబరాలు

ఎల్ఐసీ, ఇతర ఆరోగ్య పాలసీలపై కేంద్రం జీఎస్టీలను పూర్తిగా ఎత్తివేయడంతో ఏజెంట్లు, ఉద్యోగులు సంబరాలు చేసుకున్నారు. నరసాపురం ఎల్ఐసీ కార్యాలయంలో మిఠాయిలు పంచారు. దీనివల్ల ఏజెంట్లకు మంచి రోజులు వస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. హెల్త్, ఇన్సూరెన్స్ చేయించుకోవాలనుకునే సామాన్య, మధ్య తరగతి ప్రజలపై ప్రీమియం భారం తగ్గుతుంది. ఎక్కువ మంది పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతారని నరసాపురానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ సాయి తెలిపారు.

ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపులు

స్వర్ణ పంచాయతీ పోర్టల్ ప్రారంభం
జిల్లాలో రూ.33.30 కోట్లు డిమాండ్..
కలెక్షన్ రూ.లక్ష
45 ఇళ్ల నుంచి పన్నుల సేకరణ



పెదతాడేపల్లిలో చెల్లించిన ఆన్‌లైన్ రసీదు

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):పంచాయతీల్లో పన్నుల వసూలు పారదర్శకంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం తలపెట్టిన స్వర్ణ పంచాయతీ కలెక్షన్‌లు ప్రారంభమయ్యాయి. ఇంటి పన్నులు, కుళాయి పన్నులతో పాటు ఇతర పన్నులు ప్రజలు వారి ఇళ్ల నుంచే చెల్లించే విధానం అమలు జరుగుతోంది. ఇప్పటికే స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయగా సెప్టెంబర్ 1వ తేదీనుంచి ఈ పన్నుల వసూలు జరుగుతోంది. ఈ పోర్టల్ ద్వారా రూ.33.30 కోట్ల డిమాండ్ ఉండగా ఇప్పటికి లక్ష రూపాయల వసూలు జరిగినట్టు ఆన్‌లైన్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విధానంతో అక్రమాలకు చెక్ పెట్టినట్టయింది.

అక్రమాలకు చెక్..

ఆన్‌లైన్ ద్వారా ఒక ఇంటి పన్ను చెల్లింపు జరిగితే అది సెంట్రల్ సర్వర్‌లో కనిపిస్తుంది. దీంతో కింద స్థాయి గుమస్తా నుంచి పంచాయతీ కార్యదర్శి వరకూ సమీక్షల్లో పన్నుల వసూలపై కథలు చెప్పడానికి కుదిరే పరిస్థితి లేదు. జిల్లాలో భీమవరం దగ్గర ఓ పంచాయతీలో కార్యదర్శి కోట్ల రూపాయలు అవినీతి చేసినట్టు తేలడంతో ఉన్న తాధికారులే అవాక్కయ్యారు. జిల్లాలో పంచాయతీల అక్రమాలు ఎక్కడోచోట బయట పడుతూనే ఉన్నాయి. బయట పడ్డ సమయంలో సర్పంచ్‌పై కార్యదర్శి, కార్యదర్శిపై సర్పంచ్ ఇలా నిందలు వేసుకునే పరిస్థితులు ఎదురయ్యాయి. ఆన్‌లైన్ విధానం ద్వారా అక్రమాలకు తావుండదు.



మంత్రి జనార్దన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

నరసాపురాన్ని జిల్లా కేంద్రం చేయాలి

మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చిన జేఏసీ

నరసాపురం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):నరసాపురాన్ని జిల్లా కేంద్రాన్ని చేయాలంటూ జేఏసీ చేపట్టిన ఉద్యమం అమరావతికి చేరింది. గురువారం సచివాలయంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై, చేర్పులు, మార్పులపై ప్రభుత్వం నియమించిన సబ్ కమిటీ మంత్రుల్ని జేఏసీ నాయకులు కలిశారు. ముందుగా జిల్లా మంత్రి రామానాయుడు, తరువాత నాదెండ్ల మనోహర్, బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కమిటీ కన్వీనర్ సీనియర్ ఐఏఎస్ జయలక్ష్మిని కలిసి వినతిపత్రాలు అందించారు. గత ప్రభుత్వ హయాంలో ముందుగా పశ్చిమకు నరసాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించి ఆ తరువాత మార్పు చేశారన్నారు. బ్రిటీష్ హయాం నుంచి నరసాపురం సబ్ డివిజన్ కేంద్రంగా ఉంటూ వస్తుందని, ఇక్కడ భూములు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వివరాలను మంత్రులకు వివరించారు. ప్రభుత్వ విప్ నాయకర్, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, టీడీపీ ఇన్‌ఛార్జి రామరాజు, జేఏసీ కన్వీనర్ నెక్కంటి సుబ్బారావు, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి చిన్న, కలవకొలను తాతాజీ, వాతాడి కనకరాజు, డాక్టర్ ప్రకాష్, కృష్ణ, వెంకటేశ్వరావు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.,
HO : విశాఖపట్నం, BO : తణుకు
#34-13-11, 1వ అంతస్తు, గామిని కాంప్లెక్స్, రాష్ట్రపతి రోడ్డు,
తణుకు-534211. ఫోన్ : 08819-227255
TRUST - GROWTH

అనుబంధం [IV] **స్వాధీనత ప్రకటన**

(రూల్ 8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., తణుకు బ్రాంచ్, తణుకు, ప॥గో॥జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.30.04.2025 నాటికి రూ.15,00,580.25/- (అక్షరాల పదిహేను లక్షల ఐదు వందల ఎనభై రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + తేది.01.05.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత/తనఖాదారులు : **1) శ్రీ మిడతాని వెంకటేశ్వరరావు, తండ్రి : అప్పారావు,** డి నెం. 5-99, సబ్బం మురళి వీధి, రామాలయం దగ్గర, జాంపేట, వదలి, పెనుగొండ మండలం, ప.గో.జిల్లా-534324. **హామీదారులు : 2) శ్రీమతి మిడతాని భ్రమరాంబ, భర్త : వెంకటేశ్వరరావు,** డి నెం. 5-99, సబ్బం మురళి వీధి, రామాలయం దగ్గర, జాంపేట, వదలి, పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా-534324. **3) శ్రీ తూము కేశవ శ్రీనివాస్, తండ్రి : గోపాల రావు,** డి నెం. 3-36-1, మెయిన్ రోడ్, హై స్కూల్ ఎదురుగా, పైడిపర్రు, తణుకు మండలం, ప.గో.జిల్లా- 534211. **4) శ్రీ భోజనపల్లి రామ వెంకట నారాయణ సూర్య నాగేంద్ర గుప్తా, తండ్రి : సూర్య గోపాల కృష్ణారావు,** డి నెం.8-2-12, పెరవలి రోడ్, అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా, తణుకు, తణుకు మండలం, ప.గో.జిల్లా-534211 వార్లను కోరుతూ **తేది.21.06.2025 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.30.08.2025** న దిగువ వివరించిన ఆస్తిపై స్వాధీనత తీసుకొన్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.30.04.2025 నాటికి రూ.15,00,580.25/- (అక్షరాల పదిహేను లక్షల ఐదు వందల ఎనభై రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + తేది.01.05.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., తణుకు బ్రాంచ్, తణుకు, ప॥గో॥జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

(ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలు గమనించవలెను)

స్థిరాస్తి వివరములు

(శ్రీ మిడతాని వెంకటేశ్వర రావు, తండ్రి : అప్పారావు గారికి చెందిన రిజిష్టర్డ్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.5891/2021, తేది.01.10.2021 ప్రకారం

ప.గో.జిల్లా, పెనుగొండ ఎస్ఆర్‌ఓ, పెనుగొండ మండలం, వాదలి గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 78/14, 78/19 ప్రకారం విస్తీర్ణం 275 చ॥గ॥లులోని ఫ్లింత్ ఏరియా 2385 చ॥అ॥లుతో ఆర్‌సిసి రూఫ్ భవనం డినెం.4-113, అసెస్‌మెంట్‌నెం.652 తో కలదు. **హద్దులు : తూర్పు :** చప్పా గణేశ్వర రావు మరియు బీల వెంకట రావు గార్ల ఇల్లు మరియు స్థలం, **పడమర :** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** బర్ల సింహాచలం గారి స్థలం, **దక్షిణం :** మిడతాని రామారావు గారి స్థలం.

నం/- అధీకృత అధికారి
ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,
తణుకు బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా

తేది : 30.08.2025
స్థలం : తణుకు

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.,
HO : విశాఖపట్నం, BO : తణుకు
#34-13-11, 1వ అంతస్తు, గామిని కాంప్లెక్స్, రాష్ట్రపతి రోడ్డు,
తణుకు-534211. ఫోన్ : 08819-227255
TRUST - GROWTH

అనుబంధం [IV] **స్వాధీనత ప్రకటన**

(రూల్ 8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., తణుకు బ్రాంచ్, తణుకు, ప॥గో॥జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.30.04.2025 నాటికి రూ.19,99,284/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.01.05.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత/తనఖాదారులు : **1) శ్రీమతి మహమ్మద్ షబీనా బాను, భర్త : జబీర్ అహ్మద్,** డి నెం.14-12-11, పట్టికూటి వారి వీధి, ఓల్డ్ టౌన్, తణుకు, తణుకు మండలం, ప.గో. జిల్లా-534211. **2) శ్రీ మహమ్మద్ జబీర్ అహ్మద్, తండ్రి : సయ్యద్ బాజీ,** డి నెం.14-12-11, పట్టికూటి వారి వీధి, ఓల్డ్ టౌన్, తణుకు, తణుకు మండలం, ప.గో. జిల్లా-534211. **హామీదారులు : 3) శ్రీ మహమ్మద్ అబ్దుల్ కరీం, తండ్రి : మహబూబ్ హుస్సేన్,** డి నెం.15-10-13, మారుతీ టాకీస్ దగ్గర, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా-534201. **4) శ్రీ షేక్ జబీర్ అహ్మద్ జానీ, తండ్రి : అబ్దుల్ హఫీజ్ వలి,** డి నెం.16-8-17, వార్డ్ నెం.5, టేకి వారి వీధి, తణుకు, తణుకు మండలం, ప.గో.జిల్లా-534211 వార్లను కోరుతూ **తేది.21.06.2025 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.30.08.2025** న దిగువ వివరించిన ఆస్తిపై స్వాధీనత తీసుకొన్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.30.04.2025 నాటికి రూ.19,99,284/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.01.05.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., తణుకు బ్రాంచ్, తణుకు, ప॥గో॥జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

(ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలు గమనించవలెను)

స్థిరాస్తి వివరములు

(1) శ్రీ మహమ్మద్ జబీర్ అహ్మద్, తండ్రి : సయ్యద్ బాజీ గారికి చెందిన రిజిష్టర్డ్ రీలింక్విష్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.7120/2023, తేది.25.11.2023 ప్రకారం
(2) శ్రీ మహమ్మద్ జబీర్ అహ్మద్, తండ్రి : సయ్యద్ బాజీ గారికి చెందిన రిజిష్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.913/1983, తేది.04.04.1983 ప్రకారం
(3) శ్రీ మహమ్మద్ జబీర్ అహ్మద్, తండ్రి : సయ్యద్ బాజీ గారికి చెందిన రిజిష్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2120/1975, తేది.13.08.1975 ప్రకారం

ప.గో.జిల్లా, తణుకు ఎస్ఆర్‌ఓ, తణుకు మండలం, తణుకు టౌన్ వద్ద ఆర్ ఎస్ నెం.139/11 ప్రకారం విస్తీర్ణం 162.5 చ॥గ॥లులోని ఫ్లింత్ ఏరియా 740 చ॥అ॥లుతో మద్రాస్ టెర్రస్ రూఫ్ ఇల్లు డి నెం.14-12-11, అసెస్‌మెంట్ నెం.1081004085 తో కలదు. **హద్దులు : తూర్పు :** మహమ్మద్ ఇబ్రహీం గారి ఇల్లు, **పడమర :** రావూరి తాతలు గారి ఇల్లు, **ఉత్తరం :** మున్సిపాలిటీ రోడ్డు, **దక్షిణం :** కిమిడి వెంకట రావు గారి స్థలం.

నం/- అధీకృత అధికారి
ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,
తణుకు బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా

తేది : 30.08.2025
స్థలం : తణుకు

మా మంచి మాస్టార్లు

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు. భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, వైద్యులు, అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు, దేశాన్ని పాలించే నేతలను సైతం తయారు చేసేది ఉపాధ్యాయులే.. సమాజం ఇంతటి కీలక బాధ్యతలు నిర్వహించే భవిష్యత్ ఉపాధ్యాయులను తయారు చేసేది కూడా వారే. బోధనలో వినూత్న శైలి.. వెనుకబడిన విద్యార్థులను చదువులో రాణించేలా తీర్చిదిద్దడం వారి బాధ్యత. అదే సమయంలో పేద విద్యార్థులకు బాసటగా నిలిచేవారు కొందరు. చదువుల్లో ముందున్న వారిని ప్రోత్సహించే ఉపాధ్యాయులు మరికొందరు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టి తల్లిదండ్రులకు అవగాహన కలిగించే టీచర్లు ఇంకొందరు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోధనలో రాణించడంతో పాటు ప్రతిభ కనబరుస్తున్న పలువురు ఉపాధ్యాయుల పరిచయం.

చదువుల వెలుగు పోతురాజు మాస్టారు


తరగతి బోధనలో పోతురాజు మాస్టారు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఆయన పుట్టుకతోనే అంధుడు. చదువుపై చిన్నతనం నుంచి ఆసక్తి. చూపు లేకపోయినా చదువే వెలుగు ఇస్తుందని బలంగా నమ్మారు. పట్టుదలతో చదివి గురువు స్థానం అధిష్ఠించారు. చూపు లేకున్నా భవిష్యత్ తరానికి కూడా వెలుగు అందిస్తున్నారు. శ్రీనివాసపురానికి చెందిన మల్లాబత్తుల పోతురాజు, తల్లిదండ్రులు సీత, రాములు, సోదరుడు కూడా అంధులే. పోతురాజు ఆరో తరగతి వరకు ఇక్కడే చదివాడు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు హైదరాబాద్ దారుసెపా బ్లైండ్ హైస్కూల్‌లో బ్రెయిలీ లిపిలో చదివారు. అక్కడే ఇంటర్, బీఏ, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బీఈడీ పూర్తి చేశారు. 2011 డీఎస్సీలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించారు. 13 ఏళ్లుగా స్వగ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు, పరిసరాల విజ్ఞానం టెస్ట్ బుక్స్‌లోని సబ్జెక్టులను బ్రెయిలీ లిపిలోకి తర్జుమా చేయించి అనంతపురంలోని ఆర్డీటీ బ్రెయిలీ లిపి ప్రెస్‌లో ముద్రించుకుంటారు. ఈ పుస్తకాల ఆధారంగా పిల్లలకు పాఠాలు బోధిస్తారు. ఈ పుస్తకాల ఖర్చును తానే భరిస్తారు. పాఠాలు చెబుతున్నప్పుడు పిల్లలకు అర్థం అయ్యే వరకు వివరిస్తారు. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. పిల్లలకు తమ ఉపాధ్యాయుడు అంధుడనే భావన రానీయరు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి అంధత్వం ఆయనకు ఏమాత్రం అడ్డంకి కాలేదు. పుట్టిన ఊరిలోనే పదమూడేళ్లుగా పనిచేయడం సంతోషంగా ఉందంటారు. 2011లో ఆయన సేవలకు గాను ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందారు.

క్రీడాకారుల భవిష్యత్‌కు 'రాజు'బాట



ముసునూరు, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు సొంత ఖర్చుతో ప్రోత్సాహకాలను అందిస్తూ వారి భవిష్యత్‌కు బాట వేస్తున్నారు రమణక్కపేట జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వాకా నాగరాజు. బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, ఫెన్సింగ్ తదితర ఆటల్లో గ్రామీణ ప్రాంతమైన రమణక్కపేట పాఠశాల నుంచి అనేక మంది బాల, బాలికలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలను సాధించేలా ఆయన కృషి చేశారు. అరకొర వసతులు, మట్టి కోర్టులోనే శిక్షణ, పీడీ నాగరాజు ప్రోత్సాహంతో గత ఏడాది నరసారావుపేట, మార్టేరు, శ్రీకాకుళం, రామచంద్రాపురం, నంద్యాల, తెనాలి, విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో కృష్ణా జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రస్థాయిలో పలు విభాగాల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించేలా కృషి చేశారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రి, రవాణ ఖర్చులు, పోషకాహారం కోసం దాతలను ఆశ్రయిస్తారు. సొంత సొమ్ము కూడా వెచ్చించి క్రీడాకారుల భవిష్యత్ కోసం నాగరాజు శ్రమిస్తున్నారు.

సైన్స్ బోధనలో దిట్ట సుబ్బరాజు



నిడమర్రు సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): సైన్స్ బోధనలో దిట్ట సుబ్బరాజు మాస్టారు. సుబ్బరాజు మాస్టారి పాఠం వింటే మళ్లీ తిరిగి చదవాల్సిన పనిలేదంటారు ఆయన విద్యార్థులు. 17 ఏళ్ల సర్వీసులో ఆయన శిక్షణతో 30 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ సాధించారు. ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మానసికంగా, మేధోపరంగా, ఆర్థికంగా ఎన్నో సేవలందించారు. ప్రతి నెల తన జీతం నుంచి రూ.20 వేల వరకు వివిధ సైన్స్ ప్రాజెక్టులు, పిల్లల కోసం ఖర్చుపెట్టడం ఆయనకు ఆనవాయితీ. 2010లో పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలలో బయాలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా చేరిన ఆయన తర్వాత చిననిండ్రకొలను పాఠశాలకు బదలీ అయ్యారు. సైన్స్ అనేది ఒక సబ్జెక్టు మాత్రమే కాదని ఒక జీవన ప్రమాణం అని ఆయన చెబుతారు.

మండలం, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఏ సైన్స్ ప్రదర్శనలో ఆయన విద్యార్థులు పాల్గొంటే కచ్చితంగా బహుమతి సాధిస్తారు. ప్రాజెక్టు ఎంపిక నుంచి విద్యార్థులకు అవగాహన కల్పించి తయారుచేసి ప్రదర్శించేవరకు శ్రద్ధ వహిస్తారు. ఆయన ప్రాజెక్టుల జాతీయస్థాయిలో ఒకసారి, రాష్ట్రస్థాయిలో ఏడు సార్లు ప్రదర్శించారు. 2016లో పుదుచ్చేరి లో జరిగిన జాతీయ పదర్శనలో మూడో బహుమతి సాధించారు. పాఠశాల బోధనా సయమం అనంతరం విద్యార్థులను చెకుముకి, పాలిసెట్, ఏపీఆర్జేసీ, ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తారు. ఆయన విద్యార్థులు ఎంతోమంది పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీతో పాటు ఐఐటీ, ఐఐఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో సీట్లు సాధించారు.

సొంత ఖర్చుతో సైన్స్ ల్యాబ్

పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలలో సుబ్బరాజు సైన్స్ ఉపాధ్యాయుడిగా చేరే సమయానికి ఆ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి. అప్పుడు సుబ్బరాజు మాస్టారు తన సొంత నిధులతో ల్యాబ్‌కు కావల్సిన పరికరాలు, రసాయనాలు కొనుగోలు చేసి విద్యార్థులతో ప్రయోగాలు చేయించారు. విద్య ద్వారానే ఉన్నత స్థితికి చేరవచ్చని ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తారు. వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించడానికి విద్యార్థులతో పాటు సహచర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సహకరిస్తున్నారని, వారి ప్రోత్సాహంతో విద్యార్థులను తీర్చిదిద్దగలిగానని సుబ్బరాజు మాస్టారు తెలియజేస్తున్నారు.


సృజనాత్మక బోధనలో ఎంపీపీ పాఠశాల హెచ్ఎం నారాయణ


బోధన సామగ్రితో పాఠ్యాంశాలు చెబుతున్న టీచర్ వర్షిని

వినూత్న బోధనా పద్ధతులు వారి సొంతం

ఆకివీడు సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వినూత్న పద్ధతిలో బోధించడం వారి ప్రత్యేకత. మూడు భాషలలో విద్యా బోధన జరుగుతుంది. ఆకివీడు పట్టణం 2వ వార్డు పాఠశాలలో హెచ్ఎం ఆర్వీఎస్ నారాయణ (విక్రమ్), ఉపాధ్యాయిని వెలగపల్లి వర్షిని వినూత్న పద్ధతిలో విద్యాబోధన చేస్తున్నారు. విక్రమ్ 4, 5 తరగతుల విద్యార్థులకు అభ్యాసన ఉపకరణాల సహాయంతో పాఠ్యాంశాలు బోధిస్తారు. నిజ జీవితంలో సంఘటనలు మేళవించి పాఠ్యాంశాల బోధన అద్భుతం. తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలు కూడా నేర్పుతున్నారు. విద్యార్థులు వినడం, పఠన, రాయడం, భాషణ నైపుణ్యంలో అద్భుతమైన విజయాలు సాధించారు. ఉపాధ్యాయిని వెలగపల్లి వర్షిని 1, 2, 3 తరగతులకు బోధనా సామగ్రి ఉపయోగించి పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తున్నారు. అభ్యసన ఉపకరణాలు ఉపయోగిస్తూ ఆట, పాటలతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. వారి వినూత్న బోధనా శైలితో ఏ,బీ,సీ గ్రేడ్ విద్యార్థులు పాఠ్యాంశాలు సులభంగా అవగాహన చేసుకుంటున్నారు. ఈ పాఠశాలలో బట్టీ విధానానికి తావులేదు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పట్టణస్థులు, యాజమాన్య కమిటీ చైర్మన్ మజ్జి రాజేశ్వరి, సభ్యులు గురువుల బోధనా తీరును అభినందిస్తారు.

బోధనలో శాస్త్రి మాస్టారు విభిన్నశైలి


పదో తరగతి విద్యార్థులకు లెక్కలు బోధిస్తున్న హెచ్ఎం ప్రభాకరశాస్త్రి

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): బీవీఆర్ఎం బాలికల హైస్కూల్ హెచ్ఎం యనమండ్ర ప్రభాకర శాస్త్రి బోధనలో విభిన్న శైలి అవలంబిస్తారు. 1989లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు లెక్కలు, ఇంగ్లీషుల్లో విద్యార్థులకు సులభతరంగా, అర్థమయ్యేవిధంగా బోధించడం ఆయన ప్రత్యేకత. ఏ పాఠశాలలో పనిచేసిన ఆపాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తారు. లెక్కల్లో నూటికి నూరు మార్కులు వచ్చేవిధంగా మంచి బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. గత 6 ఏళ్లుగా 10వ తరగతి పరీక్షల్లో శాస్త్రి పనిచేసే హైస్కూల్లో లెక్కల, ఇంగ్లీషుల్లో ఫెయిలైనా విద్యార్థులు లేరంటే అతిశయోక్తి కాదు. లెక్కల బోధనలో కూడా అనేక చమత్కారాలతో చెప్పి విద్యార్థులను ఆకట్టుకుంటారు. ఇంగ్లీషులో విద్యార్థులతో లెటర్లు రాయించడం, మాట్లాడించడం, లాంగ్వేజ్ గేమ్స్‌తో బోధిస్తారు. విద్యార్థులు కూడా చక్కగా శాస్త్రి మాస్టారు అంటూ సంబోధించి తమ తండ్రిగా భావిస్తారు. పాలకొల్లులోని పలు సేవా సంస్థలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించాయి. 2017లో జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయం అవార్డును ఢిల్లీలో అందుకుని పాలకొల్లు కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపారు శాస్త్రి మాస్టారు.

బొమ్మల పాఠాల పొట్నూరి


బొమ్మలతో పాఠాలు చెబుతున్న అప్పారావు మాస్టారు, బొమ్మతో విద్యార్థి

పోలవరం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కొంత మంది గురువులనే గుండెల్లో నిలుపుకుని పూజిస్తారు. ఆ కోవకు చెందిన ఉపాధ్యాయుడు పోలవరం మండలం కార్మెల్‌పురం పాఠశాల ఉపాధ్యాయుడు పొట్నూరి అప్పారావు. ఆయన ఏ పాఠశాలకు వెళ్లినా పాఠ్య పుస్తకాల్లో బొమ్మలను మట్టి, అట్ట ముక్కలతో తయారుచేసి వాటితో పాఠాలు బోధిస్తారు. తాను తయారుచేసే బోధనా బొమ్మలకు సొంత సొమ్ము వినియోగిస్తారు. పాఠశాలలో సొంత ఖర్చుతో కంప్యూటర్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి కంప్యూటర్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. మండలంలో ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల నమూనాలను అట్టముక్కలతో తయారుచేసి, అక్కడి అధికారులు, విధులు, ఇతర సమాచారం విద్యార్థులకు వివరిస్తారు. మాస్టారి బోధనా పద్ధతులు చూసిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలలో చేర్చడానికి ఆసక్తి చూపిస్తున్నారు. నలుగురైదుగురు విద్యార్థులున్న పాఠశాలలో అప్పారావు మాస్టారు రాకతో 20 మంది చేరారు. ఉపాధ్యాయ వృత్తిపై మాస్టారి అంకితభావం అభినందనీయం.

నాగేశ్వరరావు ఆటల పాఠాలు


విద్యాబోధన చేస్తున్న హెచ్ఎం నాగేశ్వరరావు

చాట్రాయి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంతో పాటు పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం ఆయన ప్రత్యేకత. పచ్చదనం పరిశుభ్రత నిండిన ఆహ్లాదకర వాతావరణంలో ఆట పాటల ద్వారా వినూత్న పద్ధతులతో విద్యా బోధన చేసి అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు చాట్రాయి మండలం పోలవరం కోనేరు రంగారావు కాలనీ పాఠశాల హెచ్ఎం, రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత రాయపూడి నాగేశ్వరరావు. ఆయన పనిచేసిన పాఠశాల్లో చదివే విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలలో ప్రతిభావంతులు, ఉన్నత విద్యావంతులుగా ఎదిగారు. మంచి స్థానాల్లో స్థిరపడ్డారు. నాగేశ్వరరావు రూ.80 వేలు సొంత నిధులు ఖర్చు చేసి ఇప్పుడు పనిచేస్తున్న పాఠశాలకు పెయింటింగ్స్, బొమ్మలు వేయించి అందంగా తీర్చిదిద్దారు. గతంలో పనిచేసిన పాఠశాలలో వేలాది రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్లు, ఇతర సదుపాయాలు కల్పించారు. తోటి ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ అంకితభావంతో పనిచేస్తూ మంచి ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రుల అభిమానాన్ని అధికారుల ప్రశంసలు పొందుతున్నారు. ఆయన ఏ స్కూల్‌కు వెళితే ఆ పాఠశాలకు మహర్దశ వస్తుందని తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల నమ్మకం. 1989లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నాగేశ్వరరావు పోతనపల్లి, తుమ్మగూడెం, ఆరుగొలనుపేట, బూరుగుగూడెం, పోలవరం పాఠశాలలో పని చేసి గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దారు. 2017లో సీఎం చంద్రబాబు నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. కలెక్టర్లు, పలు స్వచ్ఛంద సంస్థల నుంచి నాగేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.

డ్రాపవుట్లపై రమణ మార్క్



తణుకు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యపై మక్కువతో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు నేలపాటి వెంకట రమణ. 1983లో ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పాఠశాల్లో ఉపాధ్యాయుడిగా చేరారు. ఆయన తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులే. ఆయన పని చేసిన పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. మురికివాడలో పిల్లలు, అనాథ పిల్లలు, డ్రాపవుట్ల నమోదుపై ఎక్కువగా దృష్టి సారించారు. వేసవి సెలవుల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను చైతన్యం చేసి పిల్లను బడికి పంపించేలా ప్రోత్సహించారు. గ్రామాల్లో దాతలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తల నుంచి విరాళాలు సేకరించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం 20 పైగా అవార్డులతో సత్కరించింది. 2021లో రాష్ట్ర విద్యా పరిశోధన మండలి అమరావతికి పాఠ్యపుస్తక రచయితగా ఎంపికయ్యారు. 2022లో జాతీయ విద్యా పరిశోధన మండలి, డైట్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్‌లో 'భారత రాజ్యాంగం మౌలిక స్వరూపం' అంశంపై ప్రత్యే వ్యాసం సమర్పించారు.

విద్యా దాత రాయపూడి



కొయ్యలగూడెం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఆ ఉపాధ్యాయుడు ఏ పాఠశాలలో పని చేసినా విద్యార్థులకు ఉత్తమ బోధనతోపాటు పాఠశాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తారు. దాతల సహాయంతో పాటు సొంత సొమ్ము వెచ్చించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు కొయ్యలగూడెం మండలానికి చెందిన రాయపూడి వెంకటరమణ. పని చేస్తున్న పాఠశాలల్లో మౌలిక కల్పనకు కృషి చేయాలని దాతల సహాయాన్ని కోరతాడు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన స్కూల్‌బ్యాగులు, యూనిఫాం, పెన్నులు, నోటుపుస్తకాలను దాతల నుంచి సేకరించి విద్యార్థులకు అందజేస్తారు. వెంకట రమణ తొలుత గోపాలపురం మండలం రేగులగుంట పాఠశాలలో నియమితులై పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అనంతరం కొయ్యలగూడెం మండలం ఏడువాడలపాలెం, రాజవరం, పొంగుటూరు, కుంతలగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేశారు. ఆ పాఠశాలన్నిటిలోనూ మౌలికవసతులు కల్పనకు కృషి చేసి ఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందారు. ఆ పాఠశాలలో గేట్లు లేని పాఠశాలకు దాతల సహకారంతో గేట్లు కూడా వేయించారు. పిల్లల నమోదు చేయించడంలో కూడా ఆయన మంచిపేరు తీసుకున్నారు. గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా దక్కించుకుని అందరికి ఆదర్శంగా రాయపూడి వెంకటరమణ నిలిచారు.

శ్రీనివాస 'విద్యా'న వనం


పాఠశాల ఆవరణలో మొక్కల మధ్య విద్యార్థులతో శ్రీనివాసరావు మాస్టార్

లింగపాలెం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంచి బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాదు పాఠశాల ఆవరణ ఉద్యాన వనంలా మార్చేశారు కలరాయనగూడెం పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాసరావు. ఆయన పనిచేస్తున్న పాఠశాల ఆవరణ పచ్చదనంతో కళకళలాడుతుంది. బెండ, వంగ సొరకాయ, బీరకాయ వంటి కూరగాయలు, రకరకాల ఆకు కూరలు, బంతిపూల మొక్కలతో ముచ్చట గొలుపుతుంది. మొక్కల పెంపకం కూడా విద్యార్థులకు ఒక పాఠ్యాంశమే. ఆరోగ్యం, ఎరువులు లేకుండా సహజమైన ఆహారం ఆవశ్యతకత, పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకు వివరిస్తారు. పాఠశాల ఆవరణలోనే ఆకుకూరలు, కూరగాయల చెట్లను పెంచడం ద్వారా తాజా కూరలతో విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని భావిస్తారు. సొంత సొమ్ముతో పాఠశాల ఆవరణను బాగు చేయించి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటుచేసి వాటిపై సొరకాయ, బీరకాయ లాంటి తీగ జాతి కూరగాయలను, ఆవరణలో వంగ, బెండ వంటి కూరగాయలు, గోంగూర, తోటకూర, పాలకూర పండిస్తున్నారు. చిన్నవయస్సు నుంచే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సహజ సిద్ధమైన ఎరువులను వాడుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. కిచెన్ గార్డెన్‌కు సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం ఎంతో ఉందన్నారు. ఉదయం, సాయంత్రం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మొక్కలకు నీరు పెడతామని, సెలవు రోజులలో మొక్కలు పాడవకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



ముసునూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): సొంత సొమ్ము వెచ్చించి పాఠశాల అభివృద్ధికి రమణక్కపేట జడ్పీ పాఠశాల సోషల్ టీచర్ షేక్ షకీలా కృషి చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో పలు రకాల పండ్లు, ఇతర మొక్కలను నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. పేద విద్యార్థులకు దుస్తులు సమకూర్చి చదువు కోసం అవసరమైన గైడ్స్, నోట్ బుక్స్, ఇతర సామగ్రి అందిస్తున్నారు. అనారోగ్యం బారిన పడిన విద్యార్థులకు వైద్య సేవలు చేయిస్తున్నారు. సులభతరమైన విద్యా బోధనతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. జాతీయ పండుగలకు నిర్వహించే ఆటల పోటీల్లో విజేతలకు ఆమె స్వయంగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో ఉన్న కరెన్సీ నాణెలను సేకరించి ప్రదర్శిస్తున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు, వాచ్‌మెన్, వంట ఏజన్సీ వర్కర్లకు సొంత ఖర్చులతో ఏటా దుస్తులు అందిస్తున్నారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యాక్రమాలు, పాఠశాల క్లబ్‌ల నిర్వహణలో షకీల టీచర్ క్రియాశీలక పాత్రతో అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులు



నతల ఇమ్మానుయేల్

ప్రొఫెసర్, ఉద్యాన విశ్వవిద్యాలయం

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో ఎంటమాలజి ప్రొఫెసర్ డాక్టర్ నతల ఇమ్మానుయేల్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన తండ్రి ఎన్ రాబర్ట్ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగిగా పనిచేశారు. ఇమ్మానుయేల్ విద్యార్థి దశనుంచి ఎన్నో అవార్డులు అందుకున్నారు. 18 ఏళ్ల ఉద్యోగ జీవితంలో పరి శోధన, బోధనా విభాగాల్లో అంతర్జాతీయ జాతీయ అవార్డులు కూడా సాధించారు. ఆయన భార్య కిరణ్ పాత్రో ఉద్యాన విశ్వవిద్యాలయంలోనే అసోసి యేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తాను ఎప్పటికీ నిత్య విద్యార్థినేనని ఇటు పరిశోధనలు, విద్యా బోధనలో పనిచేయడం ఎంతో ఇష్టమని అంటారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు రావడం తనకు మరిచిపోలేనిదన్నారు. ఇమ్మానుయేల్‌ను విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ బి.గోపాల్, విశ్వ విద్యాలయ అధికారులు అభినందించారు.



ఎన్.సాంబశివరావు

ప్రొఫెసర్, ఎన్ఆర్ఐ కళాశాల

ఆగిరిపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ అండ్ ఫార్మసీ విద్యారంగంలో అద్భుతమైన సేవలందించిన ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ కళాశాల ఈఈఈ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడీ డాక్టర్ ఎన్.సాంబశివరావుకు రాష్ట్ర ఉత్తమ అవార్డు లభించింది. ఇంజనీరింగ్ కళాశాలల విభాగంలో ఈఈఈ శాఖ కేటగిరిలో అనేక సంవత్సరాలుగా బోధనలో నాణ్యతను పెంపొందిస్తూ, పరిశోధనలో విశిష్టమైన కృషిచేస్తూ, విద్యార్థులను సృజనాత్మక ఆలోచనల వైపు తీసుకెళుతున్నారు. 2015లో జేఎన్‌టీయూ కాకినాడ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. విద్యార్థుల ప్రాజెక్టులు, పరిశోధన పత్రాలు, సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాలు, విభాగం వృద్ధి అన్నింటిలోనూ ఆయన నాయకత్వం విశేషంగా నిలిచింది. ఈఈఈ విభాగాన్ని కొత్త ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన విశేష కృషి చేశారు. ఆయనకు అవార్డు రావడంతో పలువురు అభినందించారు.



ఎ.జ్యోత్స్నదేవి

లెక్చరర్, జూనియర్ కళాశాల, నారాయణపురం

ఉంగుటూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నారాయణపురం జూనియర్ కళాశాల లెక్చరర్ రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. బాలికా విద్య కుటుంబానికి, సమాజానికి శ్రేయస్సు అని ఆమె నమ్ముతారు. తాను 2003లో లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరానని, విద్యార్థుల ఉన్నతికి, ముఖ్యంగా బాలికా విద్యకు తాను ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. తనకు తొలిసారిగా రాష్ట్ర స్థాయి అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు



కుసుమకుమారి

ప్రొఫెసర్, వాసవి ఇంజనీరింగ్ కళాశాల

తాడేపల్లిగూడెం రూరల్/కొయ్యలగూడెం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మండలం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ, ఈసీటి విభాగాధిపతి కుసుమ కుమారి రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. కొయ్యలగూడెంకు చెందిన ఆమె 12 ఏళ్లుగా వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. నిరంతరం ఏదొక కొత్త అంశం నేర్చుకో వాలనే తపనే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని కుసుమ కుమారి అన్నారు. అవార్డును శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి అందుకోనున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన కుసుమ కుమారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు, పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, సిబ్బంది, కొయ్యలగూడెం గ్రామస్తులు అభినందించారు.



డాక్టర్ మంగళగిరి హరిప్రసాద్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కైకలూరు

కైకలూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఉత్తమ విద్యా బోధనతో ఆయన పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. తాజాగా డాక్టర్ మంగళగిరి హరిప్రసాద్ రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. 2006లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ అధ్యాపకుడిగా చేరారు. 2014లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా అవార్డు అందుకున్నారు. జర్నలిజం నాగార్జున యూనివర్సిటీలో జర్నలిజం చేశారు. టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ కోర్సులో డిప్లమో చేశారు. వివిధ విభాగాల్లో జిల్లాస్థాయిలో 15 ఉత్తమ అవార్డులను అందుకున్నారు. నాగార్జున యునివర్సిటీ నుంచి లేసు అల్లికలపై పీహెచ్‌డీ ద్వారా అందుకున్నారు. హిస్టరీపై 8 రాష్ట్రస్థాయి పుస్తకాలను రాసి ప్రశంసలను పొందారు. రాష్ట్ర స్థాయి అవార్డు స్ఫూర్తితో బోధన, పరిశోధనలకు మరింత ప్రాధాన్యం ఇస్తానన్నారు.




మధిర శ్రీరామమూర్తి

బాలికల జూనియర్ కళాశాల, పాలకొల్లు

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ మధిర శ్రీరామమూర్తికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రకటించింది. శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి అవార్డు అందుకోనున్నారు. ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంమే లక్ష్యం అని, అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన శ్రీరామమూర్తి 2000లో స్కూల్ అసిస్టెంట్‌గా చేరి 2012లో ఏపీపీఎస్సీలో ఎంపికై ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేశారు. 2021 నుంచి పాలకొల్లు కళాశాలలో పనిచేస్తున్నారు. శ్రీరామమూర్తికి అవార్డు రావడంపై ప్రిన్సిపాల్ బి.అప్పారావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

కన్నతండ్రే కాలయముడు


హత్యకు గురైన మోక్షిత, వర్షిణి, శివధర్మ (ఫైల్)

ముగ్గురు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య

ఎర్రగొండపాలెం రూరల్, నాగర్‌కర్నూల్/వెల్దండ/ఉప్పునుంతల/కల్వకుర్తి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కన్నబంధం మాటున క్రూరత్వం దాగుందని తెలియదా ముక్కుపచ్చలారని పిల్లలకు! వేలు పట్టి నడిపించే నాన్నే కాలయముడు అవుతాడని ఊహించి ఉండరు ఆ చిన్నారులు! ఓ తండ్రి పేగుబంధాన్ని మరిచి తన ముగ్గురు పిల్లలనూ పాశవికంగా చంపిన దారుణ ఘటన నాగర్‌కర్నూలు జిల్లాలో వెలుగుచూసింది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్త వెంకటేశ్వర్లు(38) మేనమరదలు దీపికను 12ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వారికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), కుమారుడు శివధర్మ (4) ఉన్నారు. భార్యతో గొడవపడిన వెంకటేశ్వర్లు గత నెల 30న ముగ్గురు పిల్లలను బైక్‌పై ఎక్కించుకుని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో దీపిక తన భర్త, పిల్లలు అదృశ్యమయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టగా వెంకటేశ్వర్లు 31న శ్రీశైలం మీదుగా నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట సమీపంలోని హాజీపూర్ చౌరస్తా వరకు వచ్చినట్లు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. ఆ క్రమంలో పిల్లలు ఒక్కొక్కరుగా తండ్రితో పాటు బైక్‌పై కనిపించకపోవడం ఆందోళన రేకెత్తించింది. పోలీసులు వెల్దండ మండలం పెద్దాపూర్ దగ్గర వెంకటేశ్వర్లు మృతదేహాన్ని బుధవారం గుర్తించారు. అతడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పిల్లల జాడ కోసం సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా జల్లెడ పట్టారు. చారకొండ మండలం జూపల్లి వచ్చేసరికి వెంకటేశ్వర్లుతో పెద్దకూతురు మోక్షిత ఒక్కతే ఉంది. ఆ తర్వాత వెంకటేశ్వర్లు ఒంటరిగా కల్వకుర్తి పట్టణానికి చేరుకున్నాడని నిర్ధారణకు వచ్చారు. దాంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి జాతీయ రహదారికి ఇరువైపులా గాలించారు. గురువారం మధ్యాహ్నం ఉప్పునుంతల మండలం సూరాపూర్ తండా వద్ద వర్షిణి, శివధర్మల మృతదేహాలు, కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో మోక్షిత మృతదేహం పూర్తిగా కాలిపోయిన స్థితిలో లభ్యమయ్యాయి. వెంకటేశ్వర్లు ఒక్కోచోట పిల్లలను హతమారుస్తూ వచ్చినట్లు తేలింది. పురుగులమందు తాగించి చంపి, తర్వాత పెట్రోల్ పోసి దహనం చేశాడని భావిస్తున్నారు. వెల్దండ, ఉప్పునుంతల, కల్వకుర్తి మండలాల పోలీసులు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించారు. ప్రకాశం జిల్లా నుంచి ప్రత్యేక పోలీసు బృందం అచ్చంపేట చేరుకుంది.

ఏబీసీ చైర్మన్‌గా కరుణేష్ బజాజ్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ) చైర్మన్‌గా ఐటీసీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్స్) కరుణేష్ బజాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. పాతికేళ్లకు పైగా ఐటీసీలో వివిధ హోదాల్లో పనిచేశారు. పలు బ్రాండ్లు దేశవ్యాప్తంగా విస్తృత గుర్తింపు పొందడంలో ఆయన కృషి ఉంది. ఐటీసీ కంటే ముందు భారతీ రిటైల్ లిమిటెడ్ (భారతీ-వాల్‌మార్ట్ జేవీ)లో 'హెడ్ ఆఫ్ బ్రాండ్స్'గా పనిచేశారు. ఏబీసీ డిప్యూటీ చైర్మన్‌గా బెన్నెట్ అండ్ కోల్‌మన్ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహిత్ జైన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

8 ఏళ్ల తర్వాత తప్పు దిద్దుకున్నారు: ఖర్గే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: 'ఒకే దేశం ఒకే పన్ను' పేరిట ఇప్పటి వరకూ 'ఒకే దేశం 9 పన్నుల' విధానాన్ని అమలు చేశారని, ఎనిమిదేళ్ల తర్వాత తప్పును గ్రహించి సరిదిద్దుకునే ప్రయత్నం చేశారని కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ మార్పులపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఎక్స్‌లో ఈ మేరకు స్పందించారు. రైతుల మీద కూడా (36 రకాల వ్యవసాయ ఉపకరణాలపై) పన్ను వేశారని, మొత్తం జీఎస్టీ రాబడిలో 64% పేదలు, మధ్యతరగతి ప్రజల నుంచి వస్తోందని తెలిపారు. మోదీ సర్కారు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 22 శాతానికి తగ్గించి సంపన్నులకు మరింత లబ్ధి చేకూర్చిందని ఖర్గే దుయ్యబట్టారు. జీఎస్టీ సరళీకరణ, శ్లాబుల తగ్గింపు మంచి నిర్ణయమని, అయితే, దీనికి 8 ఏళ్లు ఎందుకు పట్టిందని మాజీ ఆర్థికమంత్రి చిదంబరం ప్రశ్నించారు.

లబ్ధిని వినియోగదారులకు అందించండి

» జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ అని, దీన్ని 'గేమ్ చేంజర్'గా అభివర్ణించారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ఈ సంస్కరణలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దాదాపు అన్ని రంగాల్లో డిమాండ్ పెరుగుతుందని, ఫలితంగా పెట్టుబడులు పెరుగుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. స్వదేశీ వస్తువుల విక్రయాలను భారీగా ప్రోత్సహించాలని పరిశ్రమ వర్గాలను కోరారు. గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆ మంత్రులపై క్రిమినల్ కేసులు

కేంద్రమంత్రుల్లో 40% మంది వీరే.. రాష్ట్రాల్లో 47%మందిపై నేరాభియోగాలు

- » కొందరిపై హత్య, హత్యాయత్నం వంటి తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు
- » ఏపీ కేబినెట్‌లోని 25 మందిలో 22 మందిపై కేసులు
- » తెలంగాణలోని 15మంది మంత్రుల్లో 11 మందిపైనా..
- » తొలి పది మంది బిలియనీర్లలో ఆరుగురు తెలుగువాళ్లే
- » సంపన్నుల జాబితాలో చంద్రబాబు, లోకేశ్ 3, 7 స్థానాల్లో: ఏడీఆర్ నివేదిక


ఆస్తులు, అప్పుల్లో పెమ్మసాని టాప్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రివర్గంలోని 72 మందిలో 40శాతం మంత్రులపైనా, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 643 మంది మంత్రుల్లో 47 శాతం మంది మంత్రులపైనా క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గ సభ్యులతోపాటు దేశంలో 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల మంత్రుల నేపథ్యాన్ని వారు సమర్పించిన అఫిడవిట్ల ద్వారా ఏడీఆర్ సేకరించింది. గురువారం ఆ వివరాలను వెల్లడించింది. వీరిలో 47 శాతం మంది తనపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు పేర్కొన్నారని తెలిపింది. ఏపీ అసెంబ్లీలో 25 మంది మంత్రులు ఉండగా, 22 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపింది. వారిలోనూ 14 మందిపై తీవ్రమైన కేసులు ఉన్నాయని తేల్చింది. తెలంగాణలో కూడా 15 మంది మంత్రుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, వారిలో ఆరుగురిపై తీవ్రమైన క్రిమినల్ నేర ఆరోపణలు ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గంలో పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన 72 మంది మంత్రులు ఉన్నారు. వారిలో 29 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. 19 మంది మంత్రులపై అత్యంత తీవ్రమైన నేర అభియోగాలు ఉన్నాయి. రాష్ట్రాల అసెంబ్లీల్లో 643 మంది మంత్రులు ఉన్నారు. వారిలో 302 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. వీరిలో 174 మంది మంత్రులు హత్య, హత్యాయత్నం, అపహరణ, మహిళలపై నేరాలు వంటి అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

పార్టీలవారీగా..

రాష్ట్రాల్లో బీజేపీకి చెందిన 336 మంది మంత్రుల్లో 136 మందిపై, కాంగ్రెస్ కు చెందిన 61 మంది మంత్రుల్లో 13 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 40 మంది మంత్రుల్లో 13 మందిపై, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 16 మందిలో 11 మందిపై, సీపీఎంకు చెందిన పది మంది మంత్రుల్లో ఆరుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.


ఆస్తుల లెక్కలు..

రాష్ట్రాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న మొత్తం మంత్రుల ఆస్తుల విలువ రూ.23,929 కోట్లు. కేంద్ర, రాష్ట్రాల్లో కలిపి చూస్తే మొత్తం 36 మంది మంత్రులు ఒక్కొక్కరి ఆస్తి రూ.100 కోట్లకు పైగానే ఉంటుంది. సగటున కేంద్ర, రాష్ట్ర మంత్రుల ఆస్తి విలువ రూ.37.21 కోట్లు. 30 రాష్ట్ర అసెంబ్లీల్లో 11 అసెంబ్లీల్లో వందకోట్లకు పైగా ఆస్తులున్న మంత్రులు ఉన్నారు. కర్ణాటకలో అత్యధికంగా ఎనిమిది మంది మంత్రులు రూ.100 కోట్లకు పైగా ఆస్తులను సమీకరించారు. ఆ తర్వాతి స్థానం ఏపీ, మహారాష్ట్రలకు దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రుల్లో ఆరుగురి ఆస్తులు రూ.100 కోట్లకు పైనే. తెలంగాణ మంత్రుల్లో ఇద్దరు మాత్రమే రూ.100 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నారని తెలిపింది.

టాప్‌లో బీజేపీ..

పార్టీల వారీగా చూస్తే బీజేపీలోనే అత్యధికంగా 14 మంది రూ.100 కోట్లకు పైగా ఆస్తులున్న మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ లో 61 మంది మంత్రుల్లో 11 మంది బిలియనీర్లు. మూడోస్థానం తెలుగుదేశం పార్టీది. కేంద్ర, రాష్ట్ర మంత్రుల వారీగా చూస్తే దేశంలో అత్యధిక ఆస్తులున్న పదిమంది మంత్రుల్లో గుంటూరు పార్లమెంట్ సభ్యుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.5,705 కోట్లు. ఆ తర్వాత స్థానంలో ఉన్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు రూ.1,413 కోట్ల మేరకు ఆస్తులు ఉన్నాయి. మూడోస్థానంలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు ఆస్తుల విలువ రూ.931 కోట్లు. నాలుగో స్థానంలో ఉన్న ఏపీ మంత్రి నారాయణ ఆస్తులు రూ.824 కోట్లు. ఐదో స్థానంలో ఉన్న కర్ణాటక మంత్రి సురేశ్ కు రూ.648 కోట్ల ఆస్తులున్నాయి. ఆరో స్థానంలోని తెలంగాణ మంత్రి గడ్డం వివేకానంద్ ఆస్తుల విలువ రూ.606 కోట్లు. ఏడో స్థానంలో ఉన్న ఏపీ మంత్రి లోకేశ్ ఆస్తుల విలువ రూ.542 కోట్లు. ఎనిమిదో స్థానంలో ఉన్న మహారాష్ట్ర మంత్రి మంగళ్ ప్రభాత్ లోఢా ఆస్తుల విలువ రూ.447 కోట్లు. తొమ్మిదో స్థానంలోని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆస్తుల విలువ రూ.433 కోట్లు. పదో స్థానంలోని మధ్యప్రదేశ్ కు చెందిన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆస్తుల విలువ రూ.424 కోట్లు. కాగా, అతితక్కువ ఆస్తులున్న పదిమంది మంత్రుల్లో త్రిపురకు చెందిన శుక్ల చరణ్ నోషియాకు కేవలం రూ.2 లక్షలు మేరకు మాత్రమే ఆస్తులు ఉండడం గమనార్హం. కాగా, ఆస్తులతోపాటు అత్యధిక అప్పులు ఉన్న మంత్రుల్లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. ఆయన అప్పుల విలువ 1,038 కోట్ల మేరకు ఉన్నాయి. ఏపీ మంత్రి నారాయణ అప్పుల విలువ 190 కోట్లు ఉంటుందని ఏడీఆర్ తెలిపింది.

లోకం తీరు



కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర నివాసంపై మళ్లీ ఈడీ దాడులు

బెంగళూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పీ నివాసంపై ఈడీ అధికారులు మరోసారి దాడులు నిర్వహించారు. చెళ్లకెరె నగరంలోని ఆయన నివాసంలో తనిఖీలు జరిపారు. బ్యాంకు ఖాతాలలో ఉన్న రూ.55 కోట్లను జప్తు చేశారు. ఎమ్మెల్యే వీరేంద్ర అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఈడీ అధికారులు గుర్తించి, ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. విచారణలో సేకరించిన సమాచారం ఆధారంగా బుధవారం మరోసారి దాడులు నిర్వహించారు. 5విలాసవంతమైన కార్లను, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.55కోట్లను జప్తుచేశారు. వీరేంద్ర తక్కువ సమయంలోనే ఏకంగా రూ.2వేల కోట్లు సంపాదించారని ఈడీ గుర్తించింది. దుబాయిలో ఉన్న ఆయన సహచరులు కూడా ఇదే దందా సాగిస్తున్నట్లు గుర్తించారు.

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఆర్మనీ కన్నుమూత

మిలన్, సెప్టెంబరు 4: ఇటలీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ జియోర్గియో ఆర్మనీ కన్నుమూశారు. ఆయన వయసు 91 ఏళ్లు. తాను నెలకొల్పిన జియోర్గియో ఆర్మనీ ఫ్యాషన్ హౌస్ 50 ఏళ్ల ఉత్సవాన్ని ఈ నెలలో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. సాధారణ ఇటాలియన్ ప్యాంటు, షర్టు వంటి రెడీమేడ్ దుస్తులతో వ్యాపారాన్ని ప్రారంభించి 10 బిలియన్ డాలర్ల సామ్రాజ్యంగా విస్తరించారు. సౌందర్య దృష్టిని వ్యాపారం గా మార్చడంలో విజయం సాధించిన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. 1934 జూలై 11న పియాసెంజా అనే చిన్న పట్టణంలో జన్మించిన ఆయన తొలుత ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో పనిచేశారు.


చెక్కును అందిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి బుల్లికృష్ణ

కేసు పరిష్కారానికి 41 ఏళ్లు

భూసేకరణలో భార్యాభర్తలకు చెరో రెండున్నర లక్షలు చెల్లింపు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు పట్టిన సమయం 41 ఏళ్లు. ఎన్నో కోర్టు వాయిదాల అనంతరం.. లోక్ అదాలత్‌లో ఈ కేసుకు పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళితే.. ఏలూరుకు చెందిన వెన్నవల్లి శ్రీరామమూర్తి ఆయన భార్యకు ఏలూరులో నాలుగు ఎకరాల 66 సెంట్ల పొలం ఉంది. 1984లో పేదలకు ఇళ్లు ఇచ్చే నిమిత్తం అప్పటి ప్రభుత్వం భూసేకరణ చేసింది. ఎకరం రూ.75 వేలు వంతున నష్టపరిహారం చెల్లించింది. అయితే ఇది మార్కెట్ ధరకు సమానం కాదని శ్రీరామమూర్తి దంపతులు ఏలూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎగ్జిక్యూషన్ పిటీషన్(ఈపీ) దాఖలు చేశారు. మరోవైపు హైకోర్టులోను పిటీషన్లు వేయగా దఫదఫాలుగా ఇప్పటి వరకూ ప్రభుత్వం ఆ దంపతులకు రూ.27 లక్షలు చెల్లించింది. అయితే 1984 నుంచి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వున్న పిటీషన్ పెండింగ్‌లోనే ఉంది. ఆ కేసు పరిష్కారానికి కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి ఇటీవల లోక్ అదాలత్‌లో పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. 1984లో ఏలూరు పాండురంగ థియేటర్ సమీపంలో శ్రీరామమూర్తి దంపతులకు చెందిన భూమిని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చిన ప్రభుత్వం వీరి ఇంటి పేరు వెన్నవల్లి వారిపేటగా కాలనీకి నామకరణ చేసింది. లోక్ అదాలత్‌లో ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని శ్రీరామమూర్తికి రెండున్నర లక్షలు, ఆయన సతీమణికి మరో రెండున్నర లక్షలు నష్టపరిహారం ఇచ్చే విధంగా ఈపీ పిటీషన్‌ను పరిష్కరించారు. ఆ రెండు చెక్కులను సీనియర్ సివిల్ జడ్జి బులికృష్ణ శ్రీరామమూర్తి దంపతులకు అందించి, రెండు కేసులు పరిష్కారమైనట్టు తేల్చారు.

కాంట్రాక్టు స్టాఫ్ నర్సు అభ్యర్థులకు 9న కౌన్సెలింగ్

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):వైద్య ఆరోగ్య శాఖ జోన్-2 పరిధిలోని ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో కాంట్రాక్టు పద్ధతిన స్టాఫ్ నర్సు పోస్టులను భర్తీ చేయడానికి ఈ ఏడాది జనవరిలో జారీచేసిన నోటిఫికేషన్ మేరకు మెరిట్ కం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపికైన 59 మంది అభ్యర్థుల జాబితాను గురువారం వెబ్‌సైట్‌లో పొందు పర్చినట్టు రాజమహేంద్రవరంలోని రీజినల్ డైరెక్టర్ తెలిపారు. జాబితాలో పేర్లు వున్న అభ్యర్థులు ఈ నెల 9న రాజమహేంద్రవరంలోని వైద్య ఆరోగ్య శాఖ ఆర్డీ కార్యాలయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ నిమిత్తం హాజరు కావాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం అదేరోజున కౌన్సెలింగ్ నిర్వహించి అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తామన్నారు.

స్నేహితుడిని పరామర్శించడానికి వచ్చి..

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):అనారోగ్యంతో వున్న స్నేహితుడిని పరామర్శించడానికి వచ్చిన మనెల్లి చినరామయ్య(79)ను లారీ ఢీకొట్టిన ఘటనలో మృతి చెందాడు. హెచ్‌సీ ఎస్.ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాలివి.. జంగారెడ్డిగూడెం మండలం తిరుమలాపురానికి చెందిన చినరామయ్య గురువారం ఈ సేవ కేంద్రం వద్ద ఆటో ఎక్కడానికి వెళ్తుండగా పేరంపేట వైపు నుంచి ఏలూరు రోడ్డు వైపు వెళ్తున్న లారీ వెనుక భాగం తగిలి కింద పడిపోయాడు. లారీ వెనుక టైరు అతని తలపై నుంచి వెళ్లగా చినరామయ్య ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలియచేశారు.

యూరియా వెతలు

సొసైటీలకు పోటెత్తిన రైతులు.. దొరసానిపాడు ఎరువుల దుకాణంలో జేసీ ధాత్రిరెడ్డి తనిఖీ

ముదినేపల్లి/కుక్కునూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రైతులకు యూరియా వెతలు తీరడం లేదు. అవసరానికి తగిన విధంగా యూరియా కేటాయింపులు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. గురువారం మండలంలోని వడాలి, వాడవల్లి సహకార సంఘాలకు సుమారు 25 టన్నుల యూరియా రాగా, వందల సంఖ్యలో రైతులు ఎగబడ్డారు. వడాలి సొసైటీకి 12 టన్నులు, వాడవల్లి సొసైటీకి 13 టన్నుల యూరియా కేటాయింపులు జరుగగా, ఆయా సొసైటీ పరిధిలోని రైతులే కాక పరిసర గ్రామాల రైతులు వచ్చి క్యూ కట్టారు. తమ సొసైటీలకు వచ్చిన కొద్దిపాటి ఎరువును రైతులకు ఎలా సర్దుబాటు చేయాలన్నది అర్థంకాక సంఘాల అధ్యక్షులు, సీఈవోలు తలలు పట్టుకుంటున్నారు.

● కుక్కునూరు మండలంలో ఈ ఏడాది పత్తి, జామాయిల్ పంటలు విస్తారంగా సాగవుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురవడంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రధానంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఐదు వేల ఎకరాల్లో పత్తి సాగవుతుంది. ప్రస్తుతం పూత, పిందె దశలో పత్తి పంట ఉండడంతో యూరియాతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు వేయాల నేది రైతులు ఆలోచన. కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ యూరియా కొరత రైతాంగాన్ని వేధిస్తుంది. యూరియా వచ్చిందన్న సమాచారం తెలిసిన వెంటనే వందలాదిమంది రైతులు ఎగబడుతున్నారు. వచ్చే పది రోజుల్లో రైతాంగం అవసరం కోసం 150 టన్నుల యూరియా కావాలని ఉన్నతాధికా రులకు సమా చారం ఇచ్చినట్టు వ్యవసాయా ధికారి బాలాజీ తెలిపారు.


ముదినేపల్లి మండలం వడాలి సొసైటీలో యూరియా కోసం గుమికూడిన రైతులు

దొరసానిపాడులో జేసీ తనిఖీ

ద్వారకాతిరుమల :దొరసానిపాడులో ఎరువుల దుకాణాన్ని గురువారం ఏలూరు జిల్లా జేసీ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక వేపాలమ్మ ఆలయం వద్దనున్న ఓ ఎరువుల దుకాణానికి వెళ్లి రిజిస్టర్లను తనిఖీ చేసి నాణ్యమైన ఎరువులు రైతులకు అందించాలని యజమానులకు సూచనలు చేశారు.


ఎరువులు బ్లాక్ మార్కెట్ తరలిపోకుండా ప్రత్యేక నిఘా : ఎస్పీ

దెందులూరు/భీమడోలు:రైతుల అవసరాలకు తీసుకువచ్చిన ఎరువులను బ్లాక్ మార్కెట్ తరలిపోకుండా ప్రత్యేక నిఘా పెట్టామని ఏలూరు జిల్లా ఎస్పీ కె.కిశోర్ తెలిపారు. దెందులూరు మండలం సీతంపేట సొసైటీ పరిధిలోని పెరుగుగూడెం బ్రాంచి గొడౌన్‌లోనూ, భీమడోలులోని సహకార సంఘ సొసైటీ గొడౌన్‌లలో యూరియా నిల్వలను విజిలెన్స్ డీఎస్పీ సింగలూరు వెంకటేశ్వరరావుతో కలిసి గురువారం పరిశీలించారు. జిల్లాలో 350 మెట్రిక్ టన్నుల యూరియాను రైతుల కోసం సొసైటీల ద్వారా ఒక్కొక్క సంఘానికి 100 మెట్రిక్ టన్నుల చొప్పున కేటాయించామని వ్యవసాయశాఖ జేడీ హబీబ్ బాషా అధికారులకు వివరించారు. ఈ వారంలో వంద టన్నుల యూరియాను దెందులూరు మండలానికి అందిస్తామన్నారు. భీమడోలు సొసైటీలో 30 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. దెందులూరు మండలంలో సీతంపేట సొసైటీ అధ్యక్షుడు యలమర్తి వీరవెంకట సత్యనారాయణ, భీమ డోలులో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, రైతులు ఉన్నారు.

33 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్

పెదపాడు:పెదపాడు మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రూ.9,03,520 విలువ చేసే 33 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశామని పెదపాడు ఏవో షేక్ ఇమామీ ఖాసిం తెలిపారు. అప్పనవీడు, వసంతవాడ గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో శ్రీశ్రీనివాస ఏజెన్సీ (అప్పనవీడు) 29.05 మెట్రిక్ టన్నులు, శ్రీశ్రీకృష్ణ ఆగ్రో ఏజెన్సీస్ (వసంతవాడ) 3.95 మెట్రిక్ టన్నులు మొత్తం 33 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసి కేసులు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు సింగులూరి వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, ఏవో మీరయ్య, విజిలెన్స్ ఎస్సై రంజిత్‌కుమార్, కె.సీతారాము, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అత్తిలిలో రెండు ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ : కేంద్ర మంత్రి వర్మ


అత్తిలి రైల్వేస్టేషన్‌లో పర్యటిస్తున్న తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి, కేంద్ర మంత్రి వర్మ

భీమవరంటౌన్/అత్తిలి, సెప్టెంబరు4 (ఆంధ్రజ్యోతి): నరసాపురం పార్ల మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జాతీయ రహదారుల నిర్మాణం, కొత్త రైల్వే ప్రాజెక్టుల సాధనపై దృష్టి సారించామని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. గురువారం భీమవరం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు హైవేల నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయల నిధులు సాధించామని, రూ.2,500 కోట్లతో చేపట్టాలనుకున్న ఎన్‌హెచ్-165 వయా భీమవరం బైపాస్ రోడ్డు ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఆర్ రేట్లు పెంచడంతో ప్రాజెక్టు వ్యయం రూ.3,200 కోట్లకు పెరిగిందని, అదనంగా పెరిగిన రూ.700 కోట్లకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించారని ఈ ప్రాజెక్టు కోసం రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైందన్నారు. ఈనెలలోనే నరసాపురం-చెన్నై వందే భారత్.. చెన్నై-విజయవాడ వందే భారత్ రైలును నరసాపురం వరకు పొడిగించాలని రైల్వే మంత్రిని కలిసి చర్చించామని, త్వరలో ఉత్తర్వులు వస్తాయన్నారు. అత్తిలి రైల్వేస్టేషన్‌లో పూరీ-తిరుపతి, కాకినాడ-చెన్నై సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లను అత్తిలి రైల్వే స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేందుకు అధికారులు అంగీకరించారని, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదలవుతాయన్నారు. అత్తిలి రైల్వేస్టేషన్‌లో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి మంత్రి పర్యటించారు. నరసాపురం-అరుణాచలం వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలును మరో నెల పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారని, ఈ రైలును రెగ్యులర్ రైలుగా మార్చాలన్న దానిపై స్పందన వచ్చిందన్నారు. జీఎస్టీ భారీగా తగ్గించటం చారిత్రిక నిర్ణయం జీఎస్టీ అమలులో మార్పులు, సంస్కరణలు తీసుకువస్తామని ప్రధాని మోదీ చెప్పినట్లుగానే, జీఎస్టీ కౌన్సిల్ స్లాబులను తగ్గించి తీసుకున్న నిర్ణయం సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. ఆరోగ్య బీమా, వ్యక్తిగత బీమాలపై ఉన్న 18 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించడం అభినందనీయమన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి లాభాల బాట పట్టించేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నామన్నారు.

ఫోన్ మాట్లాడుతూ రైలు పట్టాలపైకి..



ఏలూరు క్రైం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఓ విద్యార్థి ఫోన్ మాట్లాడుతూ పట్టాలపై వెళ్లడంతో.. రైలు ఢీకొని మృతి చెందాడు. పెదపాడు మండలం ఏపూరుకు చెందిన ఇంటర్ విద్యార్థి శిరిగిరి సాయితేజ(16) బుధవారం రాత్రి భోజనం చేసి ఫోన్ మాట్లాడుతూ గ్రామ రైల్వే గేటు వద్ద పట్టాలు దాటు తుండగా రైలు ఢీకొని ముక్కముక్కలైపోయాడు. ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు గురువారం తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

కౌలు రైతు ఆత్మహత్య



అకాల వర్షాలకు మొక్కజొన్న పంట పాడై నష్టాలు రావడంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. చింతలపూడి మండలం నర్సింగపురానికి చెందిన మాదాసు సూరిబాబు(45)కు భార్య, ఇద్దరు పిల్లలు. రెండు ఎకరాలు సొంత భూమితోపాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట వేశారు. పండిన పంటను కల్లంలో ఆరబెట్టగా కురిసిన వర్షాలకు తడిచిపోయి మొక్కలు వచ్చేశాయి. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక జీవితంపై విరక్తి చెంది 3వ తేదీ రాత్రి పురుగు మందు తాగడంతో.. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మద్యం మత్తులో పురుగుల మందు తాగి.. ఒకరి మృతి

మద్యం మత్తులో పురుగు మందు తాగిన ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. చాట్రాయి మండలం చీపురుగూడానికి చెందిన మానికల సత్యం(60) గురువారం ఉదయం అతిగా మద్యం తాగి.. ఆ మత్తులో పురుగుమందు తాగేశాడు. అస్వస్థతకు గురైన అతని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

గంజాయి పంచుకుంటుండగా ఆరుగురి అరెస్టు



గంజాయి పంచుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి మూడు కేజీల 460 గ్రాముల గంజాయి, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ రాంబాబు సిబ్బందితో ఈ నెల 3న ఏలూరు మినీ బైపాస్ రోడ్డులో నిఘా పెట్టారు. అక్కడ ఆరుగురు యువకులు గంజాయిని పంచుకుంటుండగా వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఏలూరుకు చెందిన విష్ణుశెట్టి సత్యరూపాకుమార్, కొమ్మిన మణికంఠ, తమ్మిశెట్టి రామ్‌చరణ్, అల్లంపల్లి రాజేష్‌తోపాటు మరో ఇద్దరు మైనర్ బాలలను అరెస్టు చేశారు. వీరిపై గతంలో వివిధ ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని గుర్తించారు.

తెలంగాణకు ఇసుక లారీలు.. పట్టివేత

చింతలపూడి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):తెలంగాణ సరిహద్దు మేడిశెట్టివారిపాలెం, గురుభట్లగూడెం లూపు లైన్ల నుంచి ఇసుక లారీలు వెళ్తున్నాయనే సమాచారంతో తనిఖీలు జరిపి 16 ఇసుక లారీలను పట్టుకున్నట్లు సీఐ క్రాంతికుమార్ తెలిపారు. పట్టుకున్న లారీలను రెవెన్యూ శాఖకు బదిలీ చేస్తామని చెప్పారు.

మాధవరం కంసాలిపాలెం వంతెన బంద్



తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):ఎగువన కురిసిన వర్షాలతో ఎర్ర కాలువ వరద నీటితో పోటెత్తింది. దీంతో మాధవరం - కంసాలిపాలెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ నుంచి మరింత వరద నీరు వచ్చి చేరితే వరి పొలాలు నీటమునిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

8న చేనేత కార్మిక సంఘం సభలు

నరసాపురం టౌన్, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): ఈనెల 8న పాలకొల్లు మండలం దగ్గులూరులో జరిగే ఏపీ చేనేత కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ బి జోగేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని ముద్దాలవారి వీధిలో మహాసభలపై సమావేశం నిర్వహించారు. చేనేతపై ఉన్న జీఎస్టీని రద్దు చేయాలని, 11రకాల రిజర్వేషన్లు చేనేత వారికి కల్పించాలని, చేనేత వస్త్రాలను విద్యార్థులు యూనిఫాంగా వాడాలని, ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

మహిళ అదృశ్యం

కాళ్ళ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు కాళ్ళ పోలీసులు గురువారం తెలిపారు. పెద అమిరం గ్రామానికి చెందిన మహిళ (32) భర్త చనిపోవడంతో తండ్రి వద్ద ఉంటుంది. ఈ నెల 2వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో తన ఇద్దరు పిల్లలను వదిలి వెళ్ళిపోవడంతో ఆమె తండ్రి పి.ప్రకాశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



తోట సీతారామలక్ష్మిని కలిసిన నియామక పత్రాలు చూపుతున్న భీమేశ్వర స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు

భీమవరం టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని భీమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తలుగా నియమించబడిన నూతన పాలక మండలి చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, ధర్మకర్తలు గురువారం టీడీపీ నియో జకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకవర్గం దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ దర్శనాన్ని సులభతరం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తలు చింతాడ నాగలక్ష్మి, నల్లం గంగాధరరావు ఆకుల హైమావతి పి.కార్తీక్, మల్లువలస రఘుబాబు ఎం.శ్రీనివాసరావు బీ.లక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం

కాళ్ళ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపక్కన ఆక్రమణలు తొలగింపులో భాగంగా ఇళ్లు కోల్పోయి అర్హత కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు అందిస్తామని బొండాడ సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు అన్నారు. గురువారం బొండాడలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను స్థానిక రెవెన్యూ సర్వే అధికారుల సమక్షంలో గుర్తించి పరిశీలించారు. గ్రామంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో సుమారు 70 సెంట్లు భూమిని గుర్తించినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి ఎమ్మెల్యే సమక్షంలో వారందరికీ పట్టాలు అందించే కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మన్నే శ్రీనివాస్, మన్నే సోమేశ్వరరావు, కళ్ళెంపూడి వెంకన్న, మందపాటి రవి పాల్గొన్నారు.

గణేశ్ లడ్డూ వేలం

కాళ్ళ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెద అమిరంలో క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఏర్పాటు చేసిన 10 కేజీల లడ్డూ ప్రసాదాన్ని గురువారం వేలం పాటలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కఠారి వెంకట నరసింహరాజు, వేగేశ్న జయ రామకృష్ణంరాజు, అశ్విని కృష్ణంరాజు, సోమరాజు, భరత్‌లు రూ.55 వేలకు దక్కించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

దళితుల ఇళ్ల తొలగింపుపై ఆందోళన

భీమవరం టౌన్ సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): 37వ వార్డు లంకపేటలో దళితుల ఇళ్లను తొలగించవద్దంటూ ఆ ప్రాంతం వారు గురువారం ఆందోళన చేపట్టారు. దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్, అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ఫౌండర్ కోనా జోసెఫ్ మాట్లాడుతూ డ్రెయిన్‌ను అభివృద్ధి చేస్తామంటూ కుంటి సాకుతో పేదల కడుపు కొట్టవద్దని, పేదల ఇళ్లను తొలగించవద్దని అన్నారు. సీపీఎం నాయకులు ఎం.వైకుంఠరావు, దళిత నాయకులు పిల్లి ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ ఫైట్

(3 వ పేజీ తరువాయి)

చర్యలు తీసుకోలేదు. పాలకవర్గాలు లేకుండానే ఇన్‌ఛార్జ్‌లతో పాలన నిర్వహించారు. అప్పటి ఎమ్మెల్యేలు కూడా తమ కనుసన్నల్లో మున్సిపాలిటీలు ఉంటాయన్న ఉద్దేశంతో విలీన సమస్య పరి ష్కారంపై దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రయత్నాలు చేసింది. విలీన గ్రామాలను మినహాయించి పాత వార్డులతోనే ఎన్నికలు నిర్వహిస్తామంటూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రకటిస్తూ వస్తున్నారు. తాజాగా ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలపై స్పష్టత ఇవ్వడంతో జిల్లాలో మున్సిపాలిటీలపై చర్చ జరుగుతోంది.

రిజర్వేషన్‌లపై ఉత్కంఠ

వైసీపీ హయాంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు విలీన గ్రామాలను దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. విలీన సమస్యలేని నర్సాపురం మున్సిపాలిటీ, ఆకివీడు నగర పంచాయతీకి మాత్రమే అప్పట్లో ఎన్నికల నిర్వహించారు. భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు మున్సిపాలిటీలకు రిజర్వేషన్‌లు ఖరారు చేసినప్పటికీ వాయిదా పడ్డాయి. పాతపద్ధతిలో అయితే రిజర్వేషన్‌లు మారే అవకాశం ఉంటుంది. ఈ సారి తమకు అవకాశం లభిస్తుందంటూ ఆశావహులు ఎప్పటినుంచో మున్సిపాలిటీలపై కన్నేశారు. అయితే కూటమి సర్దుబాటులో జిల్లాలో ఏ మున్సిపాలిటీ ఏ పార్టీకి వరిస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

పాత పద్ధతికే మొగ్గు ?

కూటమి నేతల్లో మాత్రం పాతపద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తే మేలన్న భావనతో ఉన్నారు. విలీన గ్రామాల సమస్య తెగేలా లేదు. విలీన పంచాయతీల్లో కూటమి కేడర్ కూడా మున్సిపాలిటీల్లో విలీనానికి ఆసక్తి చూపడం లేదు. ఇదికూడా తెలుగుదేశం, జనసేన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లను ఆలోచింప చేస్తోంది. గ్రామాలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహిస్తేనే మేలన్న భావనలో కూటమి నేతలున్నారు. మున్సిపాలిటీలు సైతం పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తలపోస్తున్నారు. వైసీపీ హయాంలో గ్రామాలను విలీనం చేసి తదనుగుణంగా వార్డులను విభజించారు. కూటమికి పట్టున్న వార్డుల్లో వైసీపీ ఓటుబ్యాంకు కలిసేలా కొత్త వార్డులను నిర్ణయించారు. ఇలా వైసీపీకి అనుకూలమైన రీతిలో వార్డులు విభజన జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకుని పాత వార్డులతోనే ఎన్నికలకు వెళ్లాలంటూ కూటమిలో బలమైన వాదన వినిపిస్తోంది. అన్నిటికంటే విలీన సమస్య పరిష్కారంపైనే ఇప్పుడంతా చర్చించుకుంటున్నారు.

ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న కొత్తపల్లి



నరసాపురం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి):కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు గురువారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ గణేశ్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

గంగలోకి గణనాథులు



గణపవరం మండలం మల్లపురాజు పేటలో గణనాథుడి ఊరేగింపు

ఆకివీడు/కాళ్ళ/పెనుగొండ,సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆకివీడులోని పొట్టిశ్రీరాములు విగ్రహం దగ్గర పూలు, పండ్ల వర్తక సంఘం ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి విగ్రహాన్ని ఊరేగించారు. శాంతినగర్ వరసిద్ధి వినాయకుడి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి నిర్వహించి అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అనంతరం భారీ ఊరేగింపుతో గణనాథులను గంగలో నిమజ్జనాలు చేశారు. కాళ్ళ, పెనుగొండ మండలాల్లో ఘనంగా నిమజ్జనాలు నిర్వహించారు.

గణపవరం:మల్లపురాజుపేటలో వినాయక మందిరం వద్ద గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ల సుబ్బారావు, మాజీ సర్పంచ్ యాళ్ల కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్యం అధ్వానం

కుప్పనపూడిలో డీపీవో ఆగ్రహం



కుప్పనపూడిలో స్కూల్ పరిశీలిస్తున్న డీపీవో రామనాథ్‌రెడ్డి

ఆకివీడు రూరల్ సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కుప్పనపూడిలో డీపీవో రామనాథ్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో అణవణువు పరిశీలించారు. గ్రామ పంచాయతీ నిర్వహించే వ్యవస్థలు తీరు సంతృప్తికరంగా లేదని, ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం అధ్వానంగా ఉందని కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామం నుంచి అనేక ఫిర్యాదులు అందాయని ఆయన సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వేల తీరు చాలా పూర్‌గా ఉందని అన్నారు. సర్పంచ్ ముత్యాల అనురాధ, ఇన్‌చార్జి ఎంపీడీవో మార్కండేశ్వరరావు ఉపసర్పంచ్ జన్నుగోపి, రూరల్ బ్యాంకు చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, ముత్యాల శ్రీను, కేశవ ఉన్నారు.

తాగునీరు వృథా



కాళ్ళ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వృథాగా పోతున్న కుళాయి నీరు

కాళ్ళ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తాగునీటి పైప్ కార్క్ పగిలి తాగునీరు వృథా పోతున్నది. కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ మాత్రం ఇలా వృథాగా నీరుగా వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

పాలకోడేరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహిళా చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సంకల్ప కార్యక్రమంలో భాగంగా మహిళలకు, విద్యార్థులకు, చిన్నారులకు బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాలు, పౌష్టికాహార లోపం వల్ల వచ్చే అనర్థాలు వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, డీసీటీవో రాజేష్, కేవీకే శాస్త్రవేత్త డెబోరా మెషియోనా, ఐసీడీఎస్ ఆకివీడు ప్రాజెక్ట్ అధికారి వాణీ విజయరత్నంలు మహిళల చట్టాలు, బాల్యవివాహాల గురించి తెలిపారు.

నిలకడగా గోదావరి



కోడేరు వద్ద నిలకడగా ఉన్న గోదావరి

ఆచంట/పెనుగొండ, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):ఈ సారి గోదావరి దోబూచులాడుతున్నది. నెల రోజులుగా గోదావరి పెరుగుతూ తగ్గుతూ వస్తున్నది. వారం రోజులుగా గోదావరి ప్రవాహం ఉధృతంగా పెరిగి రెండు రోజుల క్రితం కాస్త తగ్గుముఖం పట్టడంతో లంక వాసులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. అయితే గురువారం నుంచి గోదావరి మరలా నిలకడగా ఉంది. ఇప్పటికే మండలంలో పుష్కరఘాట్‌లు నీట మునిగాయి. రానున్న రెండు రోజుల్లో గోదావరి ప్రవాహం మరలా పెరిగే అవకాశం కనిపిస్తున్నది.

వల్లూరు వైసీపీ అధ్యక్షుడిగా పెచ్చెట్టి

ఆచంట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వల్లూరు వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెచ్చెట్టి సత్యనారాయణను నియమించినట్లు వైసీపీ మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి తెలిపారు. పెచ్చెట్టి సత్యనారాయణ తోపాటు మరో 20 మంది సభ్యులతో గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బాలికలు విద్యావంతులు కావాలి

తణుకు రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బాలికలను విద్యావంతులను చేయడం ద్వారానే మంచి సమాజం ఏర్పడుతుందని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి అన్నారు. గురువారం పైడిపర్రు, దువ్వ, తేతలి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో కిషోర బాలికలకు నిర్వహించిన బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలకు 18 వయస్సు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.నేహాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పక్షుల్ని వేటాడుతున్న ఏడుగురి అరెస్టు

మూడు నాటు తుపాకులు స్వాధీనం



నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ, పోలీసులు

నరసాపురం టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): తీరంలో గురువారం వన్య ప్రాణులను వేటాడి చంపుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. అటవీశాఖ రేంజర్ కరుణాకర్, సీఐ దురాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పీచుపాలెం సెంటర్‌లో పక్షుల్ని విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. దీంతో వేటాడి చంపి విక్రయాలకు పాల్పడుతున్న వారి వివరాలను వెల్లడించారన్నారు. మిగిలిన నిందితుల్ని కూడా పట్టుకున్నామన్నారు. వారి నుంచి తొమ్మిది పక్షులు, మూడు నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. దాడుల్లో ఎస్సై సురేష్‌కుమార్, సురేష్, రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఉండి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని జడ్పీ సీఈవో ఎం.హరనాథ్ అన్నారు. గురువారం ఎన్ఆర్‌పిఅగ్రహారం గ్రామాన్ని జడ్పీ సీఈవో సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజల ఇళ్ల వద్ద నుంచి తడిపొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. తయారీ కేంద్రాలు ద్వారా వచ్చే నిధులు ఎంతగానో తొడ్పాటు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి నారాయణరాజు, సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, ఎంపిటీసీ మున్నలూరి సువర్ణ లక్ష్మీ, ఎండీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

గురువులకు సత్కారం

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలో ఏ ఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజ రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళుర్పించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ రాజేశ్వరిని, అధ్యాపకులను విద్యార్థులు గురువందనం చేసి ఘనంగా సత్కరించారు.

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. అనంతరం స్కూలుకు విశిష్టసేవలు అందించిన వి.సుబ్బలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్ విజయకుమార్ జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో డైమండ్ లయన్స్ అడ్మిన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకోడేరు: కోరుకొల్లు గ్రామంలోని మెయిన్ పాఠశాల, ఎంపీపీ వెంకటాపురం పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పీవీ రమణరాజు, ఎ.సింహాచలం, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు మహాలక్ష్మి, వరలక్ష్మిని లయన్స్ క్లబ్ సభ్యులు పాలేశ్వరరావు, గాదిరాజు శ్రీనివాసరాజు, దుర్గాప్రసాద్, సన్నిధి కిరణ్, మహేష్, సత్తిపండు, శ్రీనులు శాలువా, పూలదండలు వేసి సత్కరించారు.

భీమవరం టౌన్: విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయటానికి నాంది ఉపాధ్యాయులేనని టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, బ్రహ్మకుమారీస్ రేవతి, లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు కంతేటి వెంకటరాజు, వడుపు గోపి, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

బీమా ప్రీమియంపై జీఎస్టీ తొలగింపు పట్ల హర్షం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):జీవిత బీమా ప్రీమియంపై జీఎస్టీ తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జీవిత బీమా పెన్షనర్ల అసోసియేషన్ సంఘం నాయకులు గరికపాటి బాపయ్య శర్మ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాయం వద్ద గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఎంతో మంది పట్టాదారులకు భారం తగ్గిందన్నారు. జీఎస్టీ తొలగించాలని ఉద్యోగ సంఘాలు, బీమా ఏజెంట్ల సంఘాలు, పాలసీదారులు ఆందోళన చేపట్టాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన మేల్కొని తొలగించడం అభినందనీయమన్నారు.

వినాయకుడి ఆలయానికి వెండి పళ్లెం



పెంటపాడు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): వినాయక వేడుకలు మొదలై గురువారానికి 9వ రోజు కావడంతో మండలంలోని ఆయా గ్రామాలలో గణనాథులకు ఘనంగా ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం మండలంలోని మిడలెవిల్, లోలెవిల్, తదితర కాలువలలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. పెంటపాడు వైష్ణవి వీధి శివారులు లో ఉండే విఘ్నేశ్వర ఆలయానికి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు దాసరి శ్రీనివాస్ దంపతులు రూ.42వేలు విలువ చేసే వెండిపళ్లాన్ని అందజేశారు.

మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణ పనులు



ఆరుగొలనులో మ్యాజిక్ డ్రెయిన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):గ్రామాల్లో మురుగు లేని విధంగా పారిశుద్య నిర్వహణకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆ దిశగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెదతాడేపల్లి, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం, అమృతపురం, ఆరుగొలను, కుంచనపల్లి గ్రామాల్లో రూ.9.60లక్షలతో మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రెయినేజీల వల్ల మురుగు బయటకు పారకుండా వాడిన చోటే ఇంకిపోయే విజయవంతమైన ప్రాజెక్టు తాడేపల్లిగూడెం మండలంలోనే తొలిసారి ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల అంజనేయులు, ఉపాధి హామీ పనుల ఏపీడీ జీవీకే మల్లికార్జునరావు, ఎంపీడీవో ఎం.వెంకటేష్, సర్పంచ్‌లు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, పిల్లా రాంబాబు, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీల్డ్ విజిట్

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): నేటి తరం విద్యార్థులకు పుస్తకాలు తప్ప సమాజం ఎలా ఉంటుందో తెలియడం లేదని, సమాజంలో జరిగే ప్రతి అంశంపై వారికి అవగాహన ఉండాలని సీఐ భీమేశ్వర రవికుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని పోలీస్‌స్టేషన్, పోస్టాఫీస్‌లను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగులు వారి విధులు, పోస్టాఫీస్‌పై అవగాహన కల్పించారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన ఉండాలి

పెనుగొండ, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):ప్రకృతి వైపరీత్యాలు వాతావరణ మార్పులు వల్ల, మానవ కార్యకలాపాలు వల్ల సంభవిస్తాయని ఎన్‌డీఆర్ఎఫ్ ప్రతినిధి శ్రీనివాస్ అన్నారు. పెనుగొండ ఎస్‌వీకేపీ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలపై సదస్సును ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు హఠాత్తుగా సంభవిస్తాయని వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ ఇనస్పెక్టర్ అరుణోదయ దివేది తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధనలు

భీమవరం టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి పూరి గుడి వద్ద వరసిద్ధి వినాయక వార్షిక మహోత్సవంలో భాగంగా గురువారం అన్న సమారాధన నిర్వహించారు. బిల్డర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గన్నాబత్తుల శ్రీనివాస్, చిక్కాల రాంబాబు, మరిడీ చక్రధరరావు, గంగుమోలు నరసింహం, దారపు మధు సుధన్‌రావులు అన్నసమారాధనలు ప్రారంభించారు. అనంతరం 5 కేజీల లడ్డును 16వేల 300లకు ప్రమీల వెంకన్న బాబు వేలంపాటలో దక్కించుకున్నారు. 26వ వార్డులో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు.

ఉండి:ఉండి సాలిపేటలో వినాయక మహోత్సవాలు ముగింపు పురస్కరించుకుని 63మందికి వస్త్రదానాలు చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు వస్త్రదానానికి సహకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి హరినారాయణరాజు, ఎన్ఆర్‌పిఅగ్రహారం ఉపసర్పంచ్ ముగ్గళ్ల సత్యనారాయణ, వానపల్లి రమేశ్ పాల్గొన్నారు.

గుర్రాలపై ఊరేగింపు



గుర్రాలపై వస్తున్న ఎమ్మెల్యే నాయకర్, ఇన్‌చార్జి రామరాజు

మొగల్తూరు, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తోట నుంచి నీటితిప్ప, కొత్తోట నుంచి మర్రితిప్ప గ్రామాల మీదుగా సుమారు రూ.9 కోట్లతో సీసీ రహదారి నిర్మాణం పూర్తి చేశారు. ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజులను గుర్రాలపై ఊరేగిస్తూ గ్రామస్థులు తీసుకువెళ్ళారు.

యువకుడిపై పోక్సో కేసు

నరసాపురం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): తీర ప్రాంత గ్రామంలో బాలికను వేధిస్తున్న యువకుడిపై గురువారం పోక్సో కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సురేష్‌కుమార్ తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థినులు ఉన్నతంగా ఎదగాలి

తణుకు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు ఉన్నతంగా ఎదగాలని ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల కార్యదర్శి చిట్టూరి సత్య ఉషారాణి కోరారు. గురువారం కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఎస్.ఆర్. షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ యు.లక్ష్మీసుందరీబాయి, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

తణుకు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ స్క్రీనింగ్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా క్యాన్సర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. కె.ఎం.ఆర్. కిషోర్ అన్నారు. గురువారం జిల్లా ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఓరల్ క్యాన్సర్ గురించి డెంటల్ వైద్యులు డా.కమల్ షా, బ్రెస్టు క్యాన్సర్‌పై కూడా అవగాహన కల్పించారు.

మంత్రిని కలిసిన త్రిమూర్తులు

భీమవరం టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో గురువారం మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కృష్ణ బలిజ పూసల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు కలిశారు. ఈ సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘీయులు నివసిస్తున్న ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నానని, ఆయా ప్రాంతాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

భీమవరం టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. నాలుగు కుటుంబాల వారికి 2 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



రామగుండం పార్కు పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో దాసి రాజు, కమిషనర్ విజయసారథి

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి దాసి రాజు అధికారులను ఆదేశించారు. అలసత్వం ప్రదర్శిస్తే సహిం చేది లేదని అన్నారు. పట్టణ ంలో జరుగుతన్న పలు అభివృద్ధి పనులను ఆర్డీవో గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం (రామగుండం పార్కు), శంభుని చెరువు డాక్టర్ అబ్దుల్ కలాం పార్కులలో జరుగుతున్న పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారథి పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

మొగలూరు. సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మొగల్తూరు రామాలయం నుంచి శేరేపాలెం మీదుగా నరసాపురం మండలం కొప్పర్రు వరకు నిర్మించే బీసీ రహదారి నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, జడ్పీటీసీ తిరుమాని బాపూజీ, మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ, శేరేపాలెం సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ స్థలం పరిశీలన

మొగల్తూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):మొగల్తూరు గ్రామ పంచాయతీకి అత్యవసరమయ్యే డంపింగ్ యార్డ్‌కు గుర్తించిన స్థలాన్ని గురువారం నరసాపురం ఆర్డీవో దాసిరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడవల మేరీ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, వార్డు సభ్యులు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ సుమారు 20వేల జనాభా పైబడి, 30 నివాస ప్రాంతాల్లో సేకరించిన చెత్తను డంప్ చేయడానికి అవసరమైన స్థలం లేక పోవడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. తాము గుర్తించిన సుమారు 2 ఎకరాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి స్వాధీనం చేసి ఆ స్థలానికి వెళ్ళే రహదారి మార్గాన్ని కల్పించాలని ఆర్డీవోను కోరారు.

దేశ సర్వతోముఖాభివృద్ధి మోదీతోనే సాధ్యం

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి):దేశ సర్వతో ముఖాభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని కిరాణా మర్చంట్స్ హాలులో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజి అధ్యక్షతన గురువారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హామీలు ఇచ్చి వాటిని ఖచ్చితంగా అమలుచేసే పార్టీ బీజేపీ అని శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీజేపీ ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక, జిల్లా పూర్వ అధ్యక్షుడు నార్ని తాతాజి పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభించకుంటే రిలే దీక్షలు

మొగల్తూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్ నుంచి భీమవరం మండలం వెంప వరకు గల ఆర్అండ్‌బి రహదారి పనులు ప్రారంభించకుంటే ఈనెల 9వ తేదీ నుంచి రిలేదీక్షలు చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి యడ్ల చిట్టిబాబు తెలిపారు. ఈమేరకు తహసీల్దార్‌కు సమాచారం కాగిత రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి పరిధిలోని పేటపల్లం, పెద్ద గొల్లగూడెం, పడమటిపాలెం, నక్కావారిపాలెం, ఇంజేటివారిపాలెం, సుబ్రహ్మణేశ్వరం, కొత్తపాలెం గ్రామాల ప్రజలతో రిలేదీక్షలు మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్‌లో చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

విద్యతోనే జీవితాలకు వెలుగు

ఆకివీడు సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్య జీవితాలకు వెలుగని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఆయన మాట్లాడారు. వివిధ కారణాల వలన మధ్యలో పాఠశాలలు మానేసిన విద్యార్థులకు దూరవిద్య చక్కటి అవకాశమన్నారు. పదవత రగతి, ఇంటర్, మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు, పెళ్ళిళ్ళ అయిన వారు చదువుకోవాలని కోరిక ఉన్న వారికి ఈ సదావకాశాన్ని వినియోగించుకొని తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకోవాలన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కాళ్ళ సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి తెలిపారు. కాళ్ళకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం కిశోర బాలికలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలను తెలుపుతూ గుట్టుచప్పుడు కాకుండా వివాహం జరిపినా సరే ఆ బాలికను హోమ్‌లో చేర్పించి భర్త, అత్తమామలు, తల్లిదండ్రులకు జైలుశిక్ష పడుతుందన్నారు.